తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

12 జనవరి 2025

సంపుటి : 203

సంచిక : 209

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## ఢిల్లీలో ముక్కోణపు సిరీస్..!

### ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేడి

- ఆప్ ప్రతిష్టకు సవాల్ కానున్న ఎన్నికలు
- వరుసగా మూడోసారి విజయంతో హ్యాట్రిక్‌పై కన్ను
- ప్రతిష్టగా తీసుకుని పోరాడుతున్న బీజేపీ




న్యూఢిల్లీ,

దేశరాజధానికి అసెంబ్లీగా ఉన్న ఢిల్లీ ఎన్నికలపై పట్టుకోసం బిజెపి ఎత్తులు వేస్తోంది. ఇప్పటి వరకు రెండు ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన ఆప్ మరోమారు గెలుపు ద్వారా హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. అయితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ సహా అనేకమంది నేతలు అవినీతి కేసుల్లో ఇరుక్కుని జైలుకు వెళ్లడంతో ఆప్ ప్రతిష్ట కొంత మసకబారింది. మరోవైపు ఆప్‌కు చెందిన పలువురు నేతలు పార్టీని వీడారు. ఈ క్రమంలో ఆప్‌కు గతంలో ఉన్న ఛరిష్మా కనబడడం లేదు. అందువల్ల బిజెపి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఫిబ్రవరిలో జరిగే ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదన్నది ఆసక్తిగా -మిగతా 2 లో



## పార్టీలో పనిచేసిన వారికే పదవులు

- త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన
- సంక్రాంతి తరవతా మంత్రివర్గ విస్తరణపై స్పష్టత
- దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం
- మీడియా సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి పేరు చాలా మంది -మిగతా 2 లో



## మెట్రో రైళ్లు ఫుల్.. బస్టాండ్లు కిటకిట

- సంక్రాంతికి ఊరెళ్లిన పట్నవాసులు
- జాతీయ రహదారులపై వాహనాల బారులు టోల్‌గేట్ల వద్ద గంటలతరబడి క్యూలు
- నగరం నుంచి ప్రత్యామ్నాయ మార్గాల్లో పంపించిన పోలీసులు

హైదరాబాద్/

సంక్రాంతి పండగ సందర్భంగా నగరవాసులు వాహనాల్లో సొంతూళ్లకు క్యూకట్టడంతో.. దాదాపు అన్ని రూట్లలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఏటా ఇదేతంతు కనిపించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. -మిగతా 2 లో



## భూ భారతితో సమస్యలకు చెక్

కేసీఆర్ ఇష్టానుసారంతో ధరణి సమస్యలు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

నల్గొండ,

ఇందిరమ్మ ఇళ్లలో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తన గెలుపులో గిరిజనుల పాత్ర అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశ చరిత్రలో -మిగతా 2 లో

## పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలి

- నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి శంకుస్థాపన
- పలు నమూనాలు పరిశీలించిన సీఎం
- ఉస్మానియాపై అధికారులతో సమీక్ష
- కార్పోరేట్‌కు దీటుగా ఉండాలని రేవంత్ ఆదేశం
- ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం



హైదరాబాద్,

ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి -మిగతా 2 లో



## టెట్ పరీక్షలో గందరగోళం


- సర్వర్ డౌన్‌తో 150మంది పరీక్షకు దూరం

హైదరాబాద్,

తెలంగాణలో నిర్వహిస్తోన్న టెట్ పరీక్షలో గందరగోళం నెలకొంది. శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన టెట్ పరీక్షా కేంద్రంలో గందరగోళం చోటు చేసుకుంది. రెండో సెషన్‌లో మధ్యాహ్నం 2గంటలకు మొత్తం -మిగతా 2 లో

## రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విప్లవం

- కాలుష్య రహిత వాతావరణం ఏర్పాటు
- గ్రీన్ ఎనర్జీ ద్వారా రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు
- హరిత ఇంధన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్
- మీడియాతో ఇష్టాగోష్టిలో చంద్రబాబు నాయుడు



అమరావతి,

రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విప్లవం రానుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విద్యుత్ రంగలో ఇదో విప్లవానికి నాంది కానుందని అన్నారు. రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు గ్రీన్ ఎనర్జీ రూపంలో రానున్నాయని తెలిపారు. అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ -మిగతా 2 లో



## తెలంగాణలో సంవిధాన్ బచావో కార్యక్రమం

-27న హాజరుకానున్న రాహుల్, ఖర్గే

హైదరాబాద్,

కాంగ్రెస్ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఈనెల 27న తెలంగాణ పర్యటనకు రానున్నారని కాంగ్రెస్ హైకమాండ్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఢిల్లీలో ముక్కోణపు సిరీస్..!

(మొదటి తరువాయి)

మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రధానంగా ఢిల్లీ ఎన్నికలపైనే చర్చ నడుస్తోంది.. ఎందుకంటే దేశానికి రాజధానిగా ఉన్న ఢిల్లీలో ఏ పార్టీలో అధికారంలోకి వస్తుందోనని అంచనాలు వేసుకుంటున్నారు. అయితే ఢిల్లీలో ఎవరు గెలుస్తారో అటుంచితో అసలు ఢిల్లీ ఎన్నికలు ఎప్పుడు మొదలయ్యాయి.. మొదటిసారిగా ఎవరు అధికారంలోకి వస్తారు అనే విషయాలపై ఒక్కసారి వెనుక్కు వెళదాం.. ఢిల్లీ లెజిస్టేటీవ్ అసెంబ్లీ మొదటిసారిగా మార్చి 7 1952న పార్ట్ సీ కింద ఏర్పాటైంది. దీనిని హోంమంత్రి కట్జూ ప్రారంభించారు. అసెంబ్లీలో అప్పుడు 48 మంది సభ్యులు ఉన్నారు. ఢిల్లీ ప్రధాన కమిషనర్‌కు సలహాదారు పాత్రలో మంత్రుల మండలి ఉంది. అయినప్పటికీ చట్టాలు చేసే అధికారాలు కూడా దీనికి ఉన్నాయి. మొదటి మంత్రి మండలికి చౌదరి బ్రహ్మప్రకాష్ నాయకత్వం వహించారు. ఆయన ఢిల్లీకి మొదటి ముఖ్యమంత్రి కూడా. అయితే 1953 రాష్ట్రాల పునర్వవస్థీకరణ కమిషన్, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం 1956 ద్వారా రాజ్యాంగ సవరణకు దారితీసింది. ఇది నవంబర్ 1 1956 నుంచి ఆమలులోకి వచ్చింది. దీని అర్థం ఢిల్లీ ఇకపై పార్ట్ సీ రాష్ట్రం కాకుండా యూనియన్‌గా మార్చబడింది. భారత రాష్ట్రపతి ప్రత్యక్ష పరిపాలనలో పాలించబడింది. దీంతో అప్పటి వరకు ఉన్న శాసన సభ, మంత్రి మండలి కూడా ఒక్కసారిగా రద్దయ్యాయి. తదనంతరం ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1957 అమల్లోకి వచ్చింది. అలాగే 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ 56 మంది ఎన్నికై, ఐదుగురు నామినేట్ చేయబడిన సభ్యులుతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను అధిపతిగా నియమించారు. అయితే కౌన్సిలుకు శాసన అధికారాలు మాత్రం లేకుండాపోయాయి. ఇలా 1990 వరకు కొనసాగుతూ వచ్చింది. మళ్లీ 1993 సంవత్సరంలో ఢిల్లీ 70 శాసన సభా శాసన సభ ఏర్పాటైంది. అయితే 1993 నుంచి 2008 జరిగిన నాలుగుసార్ల ఎన్నికల్లో ప్రజలు ఏకపక్ష తీర్పునిచ్చారు. ఒకసారి బీజేపీకి ఇస్తే, మిగిలిన మూడుసార్లు కాంగ్రెస్సుకు ఇచ్చారు. మొట్టమొదటిసారిగా 2013లో జరిగిన ఎన్నికల్లో హంగు వచ్చింది. ఇందులో బీజేకీ 32 సీట్లు వచ్చి అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పటికి పార్టీ స్థాపించి ఒక ఏడాది మాత్రమే అయిన ఆమ్‌ఆద్మీ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసి 28 స్థానాలను కైవశం చేసుకుంది. కేవలం 8 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ ఆప్ పార్టీకి మద్దతు ఇవ్వటంతో ఆప్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే అవినీతి నిరోధక ఎజెండాపై అదికారాన్ని జేజిక్కించుకున్న ఆప్ పారీఅవినీతిని దర్యాప్తు చేయటానికి స్వతంత్ర సంస్థను రూపొందించటానికి జన్‌లోక్‌పాల్ బిల్లును ఆమోదించటానికి ముందుకొచ్చింది. కానీ దాని పదవీకాలం రెండు నెలలలోపే ఉండటంతో ఆప్ జాతీయ కన్వీనర్, మొదటిసారి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లోక్‌పాల్ బిల్లును ఆమోదించడంలో విఫలమయ్యారు. దీంతో ఆయన రాజీనామా చేయడంతో మళ్లీ రాష్ట్రపతి పాలనలోకి వెళ్లింది. అయితే 2015 ఢిల్లీ ఎన్నికల్లో ఏకపక్ష ఫలితాలు వచ్చాయి. ఆప్ పార్టీ అఖండ విజయంతో తిరిగి అధికారంలోకి వచ్చింది. అసెంబ్లీలో సీట్లలో 67 సీట్లు మరియు అత్యదికంగా 54.34 ఓట్ల శాతం సాధించింది. బీజేపీ మూడు స్థానాలు రాగా కాంగ్రెస్ ఖాతా తెరవకుండాపోయింది. అధికారంలోకి వచ్చిన ఆప్‌పార్టీ మహిళలకు ఉచిత నీరు, విద్యుత్, ప్రజా రవాణా సహా అనేక సంక్షేమ పథకాలు అమలుతో ఆప్ పార్టీ 2020 మరోసారి భారీ మెజార్టీ విజయం సాధించింది. అయితే 2025 కంటే కొంచెం తక్కువగా 62 సీట్లు మాత్రమే వచ్చి 53.57 శాతం ఓట్ల శాతానికి సాధించింది. బీజేపీకి 8 స్థానాలు రాగా ఓట్లు శాతం 38.51 శాతానికి పెంచుకుంది. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో కూడా ఖాతా తెరవకుండాపోయింది. అయితే 2025 ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనేది వీడని చిక్కుముడిగా మిగిలిపోయింది.

## రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విప్లవం

(మొదటి తరువాయి)

తయారవుతుందని అన్నారు. మిగిలిన ప్రాంతాల్లో తయారయ్యే సౌర, పవన, పనీపడ్ స్టోరేజ్ విద్యుత్‌ను పూడిమాడకకు తెస్తే వాటి ద్వారా హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని చెప్పారు. ఉత్పత్తయ్యే హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మీడియాతో ఇష్టాగోష్టి సందర్భంగా హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని దీంతో ఎగుమతులు పెరిగి మనకు లాభం వస్తుందని చెప్పారు. అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని తెలిపారు. ఎన్టీపీసీలో బొగ్గు మండించటం ద్వారా వచ్చే కార్బన్ డైయాక్సైడ్‌ని పూడిమడక తెచ్చి హైడ్రోజన్ ఉత్పత్తికి వాడితే కాలుష్యం తగ్గుతుందన్నారు. గ్రీన్ కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టెకోవర్ చేసి గ్రీన్ ఆమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారని చెప్పారు. ఈ ఎ÷-లాంట్ మీద రూ.25వేలకోట్ల పెట్టుబడులు పెడుతున్నారన్నారు. కాకినాడ పోర్టు ద్వారా ఎగుమతులు జరుగుతాయని చెప్పారు. రిలయన్స్ కంపెనీ బయో కంప్రెస్డ్ గ్యాస్ తయారీకి 500కేంద్రాలు పెడుతోందని వివరించారు. ఒక్కో కేంద్రం రూ.130కోట్ల పెట్టుబడి పెడుతున్నారని చెప్పారు. బయోగ్యాస్‌కు ఉపయోగపడే గడ్డి ద్వారా ఇది తయారవుతుందని తెలిపారు. ఈ గడ్డి పెంచటానికి ఎకరాకు రూ.30వేల కౌలు రైతులకు రిలయన్స్ చెల్లిస్తుందన్నారు. ఈ కేంద్రాల వల్ల ఉద్యోగాలు వచ్చి, గ్యాస్ ఉత్పత్తిలో వచ్చే వ్యర్థాలు భూసారం పెంచేందుకు ఎరువు గానూ ఉపయోగపడుతుందని చెప్పారు. బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ స్వాపింగ్ బ్యాటరీలు మోడల్‌ను కుప్పంకి తెచ్చిందన్నారు. కుప్పంలో సూర్యఘర్ అమల్లో ఉన్న ఇళ్లకు స్వాపింగ్ బ్యాటరీలు ఛార్జింగ్ చేసుకునేందుకు ఇంటి యజమానికి డబ్బులు చెల్లిస్తుందని అన్నారు. ఇది కుప్పం సూర్యఘర్ ఇంటి వాసులకు అదనపు ఆదాయం కానుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'ఈ కేంద్రాల వల్ల ఉద్యోగాలు వచ్చి, గ్యాస్ ఉత్పత్తిలో వచ్చే వ్యర్థాలు భూసారం పెంచేందుకు ఎరువు గానూ ఉపయోగపడుతుంది. బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ స్వాపింగ్ బ్యాటరీలు మోడల్‌ని కుప్పంకి తెచ్చింది. కుప్పంలో సూర్యఘర్ అమల్లో ఉన్న ఇళ్లకు స్వాపింగ్ బ్యాటరీలు ఛార్జింగ్ చేసుకునేందుకు ఇంటి యజమానికి డబ్బులు చెల్లిస్తుంది. ఇది కుప్పం సూర్యఘర్ ఇంటి వాసులకు అదనపు ఆదాయం కానుంది.

## పార్టీలో పనిచేసిన వారికే పదవులు

(మొదటి తరువాయి)

చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి రిపోర్టు కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. పార్టీ నేతలందరూ వచ్చే 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని గట్టిగా హెచ్చరించారని చెప్పారు. ఈ నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీలు వేస్తామని, పనిచేసిన వారందరికీ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. పనిచేసిన నాయకులకే పదవులు వస్తాయన్నారు. కార్పొరేషన్ పదవుల భర్తీ ఈ నెలాఖరుకి పూర్తవుతుందని తెలిపారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పారు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు.కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. యితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ క్రమంలో రేవంత్ పర్యటన నేపథ్యంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం కానుందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకొచ్చారు. ఇప్పుడు అనూహ్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్వయంగా మంత్రి వర్గ విస్తరణపై ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.

## మెట్రో రైళ్లు ఫుల్..బస్టాండ్లు కిటకిట

(మొదటి తరువాయి)

దీనికితోడు విజయవాడ రహదారిలో రిపేర్లు కూడా వాహనదారులకు పరీక్ష పెట్టాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డెక్కడంతో ఆయా ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. శనివారం నుంచి సెలవులు ప్రారంభం కావడంతో ఇటు విజయవాడ, అటు వరంగ్ల, ఇటు నిజామాబాద్రూట్లలో రద్దీ పెరిగింది. సొంత కార్లలో బయలుదేరిన వారికి ట్రాఫక్ జామ్ చీకాకు తెప్పించింది. టోల్‌గేట్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరుతున్నాయి. దీంతో టోల్‌గేట్ల వద్ద రద్దీ లేకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను దారి మళ్లించారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో పండగ రద్దీ నివారణకు చర్యలు తీసుకున్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్ నగరవాసులు స్వగ్రామాలకు బయలుదేరారు. వరుస సెలవులు ఉండటంతో సొంతూళ్లకు తరలివెళ్లారు. మరోవైపు పండగకు వెళ్లే వారితో మెట్రో రైళ్లలో రద్దీ నెలకొంది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎల్బీనగర్, మియాపూర్, సికింద్రాబాద్, ఎంజీబీఎస్, జేబీఎస్ తదితర ప్రాంతాలకు చేరుకునేందుకు మెట్రో రైళ్లలో ప్రయాణిస్తున్నారు. మియాపూర్, రాయదుర్గం, జేఎన్టీయూ, అమీర్‌పేట్, ఎంజీబీఎస్, పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్, ఎల్బీనగర్, ఉప్పల్ తదితర స్టేషన్ల వద్ద రద్దీ నెలకొంది. సంక్రాంతి సెలవులు వచ్చాయంటే చాలు సొంతూళ్లకు పయనమవుతారు. ఈ క్రమంలో.. హైదరాబాద్-విజయవాడ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. హైదరాబాద్ నుంచి పల్లెలకు వాహనాలు బారులు తీరాయి. ప్రతీసారి ఉన్నట్లే భారీ వాహనాల రద్దీతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది. సంక్రాంతి సందర్భంగా సొంత ఊర్లకు పయనమైన వాహనాలతో టోల్ ప్లాజాల దగ్గర వాహనాల రద్దీ కొనసాగుతోంది. గత రాత్రి నుంచి ఇప్పటివరకు కూడా టోల్ గేట్స్ దగ్గర వాహనాల తాకిడి భారీగా ఉంది. జగ్గయ్యపేట దగ్గర చిలకల్లు, నందిగామ దగ్గర కీసర, గన్నవరం దగ్గర పొట్టిపాడు చెక్ పోస్టుల దగ్గర వాహనాల రద్దీ నెలకొంది. దీంతో సాధారణ రోజుల కంటే ఎక్కువ గేట్లను అందుబాటులో తెచ్చి వాహనాలను అనుమతి పంపిస్తున్నారు. రోజుకి సాధారణ రోజుల్లో 15 వేల వాహనాలు టోల్ గేట్ల నుంచి బయటకు వెళ్తుండగా.. ఇప్పుడు పండగ సీజన్ కావటంతో వాటి సంఖ్య 40,000 వరకు ఉంటుందని టోల్ గేట్ సిబ్బంది చెబుతున్నారు. వివిధ మార్గాల నుంచి వస్తున్న వాహనాలతో విజయవాడ నగరంలో ఫుల్ ట్రాఫిక్ జామ్ అవుతుంది.. ఇతర ప్రాంతాల నుంచి విజయవాడ వైపుకు వస్తున్న వాహనాలతో నగరంలోని ప్రధాన రహదారులు కిక్కిరిసి పోతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుపై రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. వారధి వైపు నుంచి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాల వాహనాలు నగరంలోకి వస్తున్నాయి. అదే విధంగా హైదరాబాద్ హైవే నుంచి నగరంలోకి వచ్చి ఉభయ గోదావరి, విశాఖ వైపుకు భారీగా వాహనాలు తరలి వెళ్తున్నాయి.

## పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలి

(మొదటి తరువాయి)

రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ లను సీఎంకు వివరించిన అధికారులు. పలు మార్పులు, చేర్పులను రేవంత్ రెడ్డి సూచించారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం.. ప్రతి ఒక్కరూ ఊరెల్లి నలుగురితో కలవాలి.. ఇక, రాబోయే 50 ఏళ్ల కాలానికి గాను అవసరాలను అంచనా వేసి కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండేలని చూడాలన్నారు. చికిత్స కోసం అన్ని జిల్లాల నుంచి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను డెవలప్ చేయాలని సూచించారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాలను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

## భూ భారతితో సమస్యలకు చెక్

(మొదటి తరువాయి)

ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా భూ భారతి చట్టం రూపుదిద్దుకుంటుదన్నారు. భూ భారతిని గవర్నర్ కూడా ఆమోదించారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన ధరణి అమలు చేసిందని.. కనీస నిబంధనలు కూడా లేకుండా ధరణి అమలు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 15 లోగా భూ భారతి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుందని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలసి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు.

## టెట్ పరీక్షలో గందరగోళం

(మొదటి తరువాయి)

750 మంది పరీక్ష రాయాల్సి ఉండగా.. 467 మంది హాజరయ్యారు. సర్వర్ డౌన్ కారణంగా 150 మంది అభ్యర్థులకు టెట్ పరీక్ష నిలిచిపోయింది. దీంతో పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థుల కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. అభ్యర్థులకు మద్దతుగా వారి కుటుంబ సభ్యులు శంషాబాద్- షాబాద్ రహదారిపై బైఠాయించారు.

## తెలంగాణలో సంవిధాన్ బచావో కార్యక్రమం

(మొదటి తరువాయి)

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావడంతో ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నిర్ణయించింది. ఈ సందర్భంగా తెలంగాణలో జరగనున్న 'సంవిధాన్ బచావో' ప్రదర్శనలో వారు పాల్గొనబోతున్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇటీవల జరిగిన సమావేశంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరసనలు వ్యక్తం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, జనవరి 26, 2024 నుంచి జనవరి 26, 2026 వరకు దేశవ్యాప్తంగా 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర'ను చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ యాత్రను విజయవంతం చేయడానికి అన్ని స్థాయిల కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. మహేశ్‌కుమార్ గౌడ్ మంగళవారం పార్టీ శ్రేణులకు రాసిన లేఖలో, రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ చేస్తున్న కుట్రలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ చొరవ తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పార్టీ విస్తృత కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ పర్యటనతో తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారు. 'సంవిధాన్ బచావో' ఉద్యమానికి ఈ పర్యటన కీలక మైలురాయిగా నిలుస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొనబోతున్నారు

## చిన్నారి రేన్సిక ను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి.



**తరంగాలు జనవరి 11 చెన్నారావుపేట**

చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన బర్ల సుజాత యాకయ్యల కుమారుడు సూర్యప్రకాష్ అనూష ల కుమార్తె రేన్సిక పుట్టినరోజు సందర్భంగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి బర్ల రేన్సిక ను నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మన్యం వీరేందర్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్ టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బూర సుదర్శన్ మాజీ ఎంపీటీసీ మొగిలి రమాదేవి కేశవరెడ్డి, హంస వినోద్, మేడి సాయి కృష్ణ, భూక్య శంకర్ ,గుర్రం రవి ,వీరస్వామి, భానోత్ దేవ్ సింగ్ , బిజెపి నాయకులు మామిడాల రమేష్ ,మేడి సంతోష్, చందాల చంద్రమౌళి, మరాటి ఉప్పలయ్య మిత్రులు రమేష్ వినోద్ కోటి తదితరులు పాల్గొన్నారు.

## 30 రోజులలో 1000 కిలోమీటర్ల లక్ష్యం పూర్తి

**కాజీపేట ఏసిపి తిరుమల రావు చేతుల మీదుగా మెడల్,సర్టిఫికెట్**




**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**

అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కాజిపేట,తిరుమల రావు చేతుల మీదుగా మెడల్,సర్టిఫికెట్ పొందిన మడికొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ నవంబర్ 16వ తారీకు నుండి డిసెంబర్ 15వ తారీకు వరకు కన్నూరు సైక్లింగ్ క్లబ్ కేరళ వారు నిర్వహించినటువంటి ఆన్లైన్ పోటీలలో పాల్గొని,వారు నిర్దేశించిన 30 రోజులలో 1000 కిలోమీటర్ల లక్ష్యం పూర్తి చేయగా వారు పోస్ట్ ద్వారా సర్టిఫికెట్ మెడల్ పంపించగా కాజీపేట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తిరుమల రావు చేతుల మీదుగా సర్టిఫికెట్ మెడల్ అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ మాట్లాడుతూ...నేను గత మూడు సంవత్సరముల నుండి సైక్లింగ్ చేయడం అలవాటు చేసుకున్నాను ఇప్పటివరకు 14వేల కిలోమీటర్లు పూర్తి చేయగలిగాను.నా వయసు 55 సంవత్సరములు నేను సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నాను అని తెలిపారు.

## 25 క్వింటాల నల్ల బెల్లం పట్టివేత

**ఎస్సై మాలోత్ సురేష్**



**నర్సింహులపేట, జనవరి 11 (తరంగాలు ):**

25 క్వింటాల నల్ల బెల్లాన్ని అక్రమంగా తరలిస్తున్న మూడు వాహనాలను పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై సురేష్ శనివారం తెలిపారు. వివరాల్లోకి వెళితేమండలంలోని పూసల తండా శివారులో బాదావత్ లక్ష్మ పొలం వద్ద వాహనంలో ఉన్న బెల్లం బస్తాలను డంపు చేస్తుండగా అటు పక్క పోలీస్ పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో అనుమానస్పదంగా ఉండడంతో అక్కడికి వెళ్లి చూడగా బొలెరో వాహనాన్ని, ఇండికా కారును, ద్విచక్ర వాహనాన్ని అదుపులోకి తీసుకొనిపోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, రమేష్, తదితరులు ఉన్నారు.

## ప్రశాంత్ నగర్ రెడ్డి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం

**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**



హన్మకొండ ప్రశాంత్ నగర్ రెడ్డి సంక్షేమ సంఘం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వడ్డేపల్లి పి ఆర్ ఆర్ భవన్ లో నేడు ప్రశాంత్ నగర్ రెడ్డి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హన్మకొండ జిల్లా రెడ్డి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పత్తి సంపత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రశాంత్ నగర్ రెడ్డి సంక్షేమ సంఘం 2012-13 లో 60 కుటుంబాలతో ప్రారంభించుకొని నేటికీ 167 కుటుంబాలు గా ఏర్పడిందని రెడ్డి సంక్షేమానికి కాకుండా మా ప్రశాంత్ నగర్ రెడ్డి సంక్షేమ సంఘం ద్వారా ప్రశాంత్ నగర్ లో ఉండబడిన ప్రతి కమ్యూనిటీకి సఖ్యత సంఘ భావము పరస్పర సహకారం అందించే విధంగా పనిచేస్తుందని అన్నారు హన్మకొండ జిల్లాలో ఉన్న రెడ్డి సంక్షేమ సంఘాలకు ప్రభుత్వం నుండి అన్ని సంక్షేమ పథకాలు సహాయ సహకారాలు అందించే విధంగా నా వంతు కృషిగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.అనంతరం 2025,2026 సంవత్సరాలకు గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా శారు వెంకట్ రెడ్డి,అధ్యక్షులుగా ఎడమ వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా పదిరి నర్సింహారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా చెట్టేటి రాం రెడ్డి,సహ కార్యదర్శి గా కటుకూరి అశోక్ రెడ్డి,ట్రెజరర్ గా పిన్నింటి రాజిరెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జన్నపురెడ్డి రాజిరెడ్డి,గంకిడి శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్లు గా నరహరి మహిపాల్ రెడ్డి,చెరుకు రవిందర్ రెడ్డి ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో రెడ్డి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మహనీయులు వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం

**-అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**




**మహబూబాబాద్ బ్యూరో జనవరి 11 (తరంగాలు)**

మహనీయులు వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా వడ్డే ఓబన్న నిర్వహించిన పాత్ర, ఆయన జీవిత చరిత్రను జిల్లా వెనుకబడి తరగతుల అధికారి చదివి వినిపించారు అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరిం చుకోవాలన్నారు. తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. మహనీయులు చేసిన గొప్ప పనులను స్మరిం చుకోవడం వల్ల వారు అందించిన స్ఫూర్తి, విలువలు తెలుస్తాయని అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రి టిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. స్వార్థ ప్రయోజనాలతో బ్రతికే సమాజంలో ఆనాటి కాలంలోనే ఆయన నిస్వార్థంగా మంచి విలువలను పాటిస్తూ దేశం కోసం పోరాటం చేశారని అన్నారు. ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం చేస్తూ గడిపారని ఆయన చేసిన సేవలను గుర్తు చేసు కోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి నరసింహస్వామి, జెడ్పీ సీ ఈ ఓ పురుషోత్తం, మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాసరావు వడ్డెర సంఘం నాయకులు గుంజ హనుమంతు జిల్లా నాయకులు రామచంద్రు పెంద్రాల రాందాస్ చిరంజీవి నాగలక్ష్మి వెంకన్న ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పలువురు బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అల్లం గణేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వేం నరేందర్ రెడ్డి

**కేసముద్రం, జనవరి 11, (తరంగాలు)**



కేసముద్రం మండల కేంద్రానికి వచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి తన పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వాదం తీసుకున్న యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్

## 2011-12 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తరంగాలు జనవరి 11 దుగ్గొండి**

దుగ్గొండి మండలం నాచినపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2011 -12 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం శనివారం నాడు పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు అనంతరం వారు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా భద్రతే మా విధి

**కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్**



**కేసముద్రం జనవరి 11, (తరంగాలు)**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్ ఆధ్వర్యంలో కేసముద్రం మండలం లోని వివిధ గ్రామాలలో ఆటోలో మైక్ బిగించుకొని పండగలకు వెళ్లే ఊరికి వెళ్లే ప్రజలకు తగు సూచనలు చేయించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ, ప్రజలు పండగలకు వెళ్లే టప్పుడు తగు జాగ్రత్త లు పడాలని, ఎవ్వరు కూడా దొంగల బారిన పడకూడదని, విలువైన వస్తువులను బ్యాంకులో దాచుకుని వెళ్లాలని, ఊరికి వెళ్లే విషయాన్ని వాట్సప్ గ్రూపులలో పంచుకోకూడదని,ఎక్కువ రోజులు ఊరికి వెళ్లే పరిస్థితి వచ్చినట్లైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## దుగ్యాల శ్రీనివాసరావు 4వర్ధంతి సందర్భంగా మహా అన్నదానం

**తొర్రూర్ జనవరి 11 తరంగాలు...**



మాజీ శాసనసభ్యులు డాక్టర్ దుగ్యాల శ్రీనివాసరావు 4 వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వేల్తూరి మల్లేశం డి ఎస్ ఆర్ చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు రామ సహాయం క్రిష్ణ కిషోర్ రెడ్డి, (డిసిసిబి డైరెక్టర్) పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుగ్యాల శ్రీనివాసరావు చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గా గెలిచినప్పుడు ఆయన చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ రోజు 100 ల మంది అంగన్వాడీ టీచర్లు ఉన్నారంటే దానికి కారణం దుగ్యాల శ్రీనివాసరావు అని అన్నారు.అయిన చనిపోయి నాలుగు సంవత్సరాలు అయినా కూడా మా అందరిలో బ్రతికే ఉన్నారన్నారు.శ్రీనివాస రావు పేరు చిరస్థాయిలో నిలిచెల (డి ఎస్ ఆర్) చారిట్రబుల్ ట్రస్ట్ నిర్వహించామన్నారు.ప్రతి సంవత్సరం శ్రీనివాస్ రావు పుట్టిన రోజు మరియు వర్ధంతి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నమాన్నరు. ఈకార్యక్రమంలో కార్యకర్తలు,నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర 2వ మహాసభను జయప్రదం చేయండి...




**తొర్రూర్ జనవరి 11 తరంగాలు...**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యను చర్చించేదుకు జరుగు మహాసభలను జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు.. నేడు తొర్రూర్ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా రాష్ట్ర 2వ మహాసభల పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతు జనవరి 19న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ మహాసభలు నిర్వహిస్తున్నామని అన్నారు. పట్టణాలలో ప్రజలకు ఆరోగ్యాన్ని కాపడటానికి మురికి కాలువలు తీస్తూ కొవ్వొత్తుల కరుగుతున్న మున్సిపల్ కార్మికుల జీవితాలను పట్టించుకునే వారు లేరన్నారు. పాలకుల సన్మానాలు సత్కారాలతో కార్మికుల కడుపులు నిండవని వారి వేతనాలు పెంచి, పర్మినెంట్ చేసినప్పుడు మాత్రమే వారికి నిజమైన సంతోషం ఆనందం అని అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ సరిగా చెల్లించాలని, చెల్లంచని వారిని చట్టరీత్యా చర్య తీసుకోవాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అన్నారు. 2016లో దేశ అత్యున్నత న్యాయస్థానం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇచ్చిన తీర్పును నేటికీ అమలుకు పోనుకోకపోవడం సరికాదన్నారు. ప్రతి కార్మికుడికి కుటుంబ పోషణకు కనీస వేతనం 26,000 ఉండాలని అనేక ప్రభుత్వ నివేదికలు చెపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకొని అమలకు పూనుకోకపోవటం కార్మిక ద్రోహమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల నుండి కార్మికులు హాజరై తమ ఎదుర్కొకుంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్తు ఉద్యమకర్తవ్యాలను చేపట్టడానికి జరుగు ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఏర్పుల మహేందర్ మంగళపల్లి ప్రసాద్ అరవపల్లి వెంకన్న మున్సిపాలిటీ అధ్యక్షుడు రామస్వామి, కుమార్ బిక్షపతి శ్రీరాములు మురళి వెంకన్న యాకయ్య వెంకన్న మోహన్ సుధాకర్, లక్ష్మి వెంకటమ్మ,వెంకట లక్ష్మి సుగుణ పద్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలుగు వెలుగు సాహితీ నంది పురస్కారం అందుకున్న సోమయాజుల భవాని




**మఠంపల్లి జనవరి 11, తరంగాలు**
సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి కి చెందిన తెలుగు ఉపాధ్యాయిని ప్రస్తుతం జెడ్.పి.హెచ్.యస్ పెదవీడు లో విధులు నిర్వహిస్తున్న సోమయాజుల భవాని విద్యా రంగంలో విశిష్టమైన సేవలు అందించినందుకు హైదరాబాద్ లోని త్యాగరాయ గానసభలో శనివారం జరిగిన తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు 2025 నంది పురస్కార మహోత్సవం లో నంది పురస్కారం అందుకున్నారు.ఈసందర్భంగా తన సేవలను గుర్తించి సాహితీ వేదిక వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ,తెలుగు వెలుగు వ్యవస్థాపకులు పోలోజ్ రాజ్ కుమార్,విశ్వ కళా విరాట్ బ్రహ్మశ్రీ డా. వంగాల శాంతి కృష్ణ , కవి గుర్రం జాషువా వారసురాలు అమృతపూడి రేవతి సాహితీ వేదిక సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మఠంపల్లి గ్రామస్తులు,ఉపాధ్యాయులు బంధుమిత్రులు భవాని ని అభినంచారు.

# ప్రారంభానికి నోచుకోని పాకాల ఆడిటోరియం...


**-పనులు దక్కించుకోవాలనే ఆశ తప్ప అభివృద్ధిపై దృష్టి లేదు..**
**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి...**



**నర్సంపేట జనవరి 12 తరంగాలు:**
బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 95 శాతం పనులు పూర్తిచేసినా పాకాల ఆడిటోరియం నేటికీ పూర్తికాక ప్రారంభానికి నోచుకోకపోవడం రాష్ట్ర ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 8 వ వార్డులో గల పాకాల ఆడిటోరియంను స్థానిక బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులతో కలిసి శనివారం పెద్ది సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని పేద మరియు మధ్యతరగతి ప్రజలు పెళ్లిళ్లు మరియు ఇతర కార్యక్రమాలకు తక్కువ ధరకే ఏసి ఆడిటోరియం తీసుకురావాలని సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో టి యు ఎఫ్ ఐ డి సి ఓ నుండి రూ .6 కోట్ల 50 లక్షల నిధులను మంజూరు చేయించి బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే 95 శాతం పనులు పూర్తిచేసినా మిగిలిన ఐదు శాతం పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచినా నేటికీ పనులు పూర్తయి ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడం నియోజకవర్గ ప్రజల దురదృష్టమని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి పనితనానికి నిదర్శనం అని పెద్ది అన్నారు. ప్రస్తుతం నర్సంపేటలో గెలిచిన ఎమ్మెల్యే ఆడిటోరియం వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆరోజు పనులు ఏ స్థితిలో ఉన్నాయో ఇప్పుడు కూడా ఆ విధంగానే ఉంది అంగుళం కూడా పనులు ముందుకు కదలకపోవడం దురదృష్టకరమన్నారు. ఆరు కోట్ల 50 లక్షల రూపాయలు ఖర్చుపెట్టిన ప్రజలకు అందుబాటులోకి తీసుకు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. నర్సంపేట ప్రస్తుత ఎమ్మెల్యేకు కాంట్రాక్టుల పైన ఉన్న దృష్టి అభివృద్ధిపై లేదన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి ఓ నిధులన్నీ దొంగ జీవోలు అని దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు ఇవాళ టెండర్ల రూపంలో వాళ్ల సొంత ఏజెన్సీ తో ఏ మొఖం పెట్టుకొని పనులు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా పాకాల ఆడిటోరియం నర్సంపేట మున్సిపాలిటీ ప్రజలకు ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్, ఫిష్ మార్కెట్, అన్ని ఒకే జీవో ద్వారా వచ్చాయని ఏసీ స్టోరేజ్ కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు ఉన్నటువంటి మార్కెట్ కూడా 7 కోట్ల రూపాయలతో తీసుకురావడం జరిగిందని దాన్ని కూడా పెండింగ్లో పెట్టడం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణ అభివృద్ధికి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో 50 కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చానని ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు దాటినా ఆ నిధులను ఖర్చుపెట్టకుండా కేవలం టెండర్లు ఎలా దక్కించుకోవాలి అనే దాని పైన దృష్టి సారించారని ప్రజలకు ఉపయోగపడే పనుల పట్ల కనీసం ఒక్క సమీక్ష కూడా చేయకుండా జిల్లా యంత్రాంగానికి పట్టింపు లేదన్నారు. జిల్లా కలెక్టర్ ఒకసారి కూడా పాకాల ఆడిటోరియం వైపు చూడలేదని టి యు ఎఫ్ ఐ డి సి ఓ నిధులకు చైర్మన్ అయిన కలెక్టర్ దృష్టికి ఆడిటోరియం విషయం తీసుకెళ్లగా పాకాల ఆడిటోరియం నిర్మాణంలో ఉంది అనే విషయం తనకు తెలియదని స్థానికంగా ఎవరు కూడా నా దృష్టికి తీసుకు రాలేదని కలెక్టర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన నిధులను వెంటనే ఖర్చు పెట్టాలని పేద వర్గాలకు అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని లేనిచో ఎక్కడెక్కడ అయితే పనులు పెండింగ్లో పెడుతున్నారో పనుల వద్ద పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు, కౌన్సిలర్లు, పట్టణ కార్యదర్శి, వార్డు అధ్యక్షులు, పట్టణ మరియు యూత్ కమిటీ బాధ్యతలు అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వల మోడల్ స్కూల్ నందు ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**-పరిమి నవీన్ ప్రిన్సిపాల్**



**కేసముద్రం, జనవరి 11, (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల తెలంగాణ మోడల్ స్కూల్ నందు 6 నుండి 10 వ తరగతి వరకు ప్రవేశానికి దరఖాస్తులు ఈ నెల 6 వ తేది నుండి ఫిబ్రవరి 28 వరకు స్వీకరించబడతాయి. ఈ దరఖాస్తులు ఆన్లైన్ ద్వార మాత్రమే చేసుకోవాలి. ప్రవేశ పరీక్ష ద్వార 6 వ తరగతి లో 100 సీట్లు 7 నుండి 10 తరగతులలో ఖాళీ సీట్లు భర్తీ కానున్నాయి.ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13 న 6 వ తరగతి వారికి ఉదయం 10 గంటలనుండి 12 గంటలవరకు 7 నుండి 10 వ తరగతి వారికి 2 గంటలనుండి 4 గంటలవరకు స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్లో నిర్వహించడం జరుగుతుంది. దీనితో అత్యాధునిక సైన్స్ ల్యాబ్ లు, కరాటే క్లాసులు విశాలమైన తరగతి గదులు, సౌకర్యవంతమైన టాయిలెట్స్, అహలాధాకరమైన గార్డెన్ వంటి అదనపు సౌకర్యాలతో, కార్పొరేట్ హంగులతో పాఠశాల నిర్వహణ జరుగుతుంది. ఇప్పకే ఇంగ్లిష్ మీడియం లో అనుభవం ఉన్న టీచర్స్ తో విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు,నోటుబుక్స్,ఏకరూప దుస్తులు,, మధ్యాహ్నం భోజనం,వృత్తి విద్యా కోర్సులు విద్యార్థులకు అందుబాటులో వున్నాయి.

## కుమ్మరి కుంట్ల జగ్గయ్య జ్ఞాపకార్థం జీ . పి కార్మికులకు నూతన వస్త్రాల అందజేత



**మఠంపల్లి జనవరి 11, తరంగాలు**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి కుంట్ల జగ్గయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు మాజీ ఎంపీపీ కుమ్మరి కుంట్ల లక్ష్మివెంకటనారాయణ సంక్రాంతి పండుగ సందర్భంగాశనివారం చౌటపల్లి గ్రామపంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలను అందజేశారు.ఈకార్యక్రమంలో మఠంపల్లి మాజీ ఎంపీపీ కుమ్మరి కుంట్ల లక్ష్మి వెంకట నారాయణ , శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్ సింగారపు సైదులు,దేవాలయ ఈ వో నాగేళ్ల శంబి రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోడే లింగయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండేటి రామిరెడ్డి , మాజీ సర్పంచ్ ఇరిగేల సీతారాంరెడ్డి , మాజీ సర్పంచ్ గుండెపంగు కృష్ణవేణి నరేష్ .
చక్కెర సుధాకర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## కనికరం లేని తల్లి తండ్రులు



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి11,తరంగాలు**
సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలం నంద్యాలగూడెం పరిధిలో కనికరం లేని తల్లిదండ్రుల కర్కశం.22 ఎల్ ఎస్ ఆర్ ఎస్ పి కాలువలో అపుడే పుట్టిన మగ శిశువును పడేసిన గుర్తుతెలియని వ్యక్తులునీటి కాలువలో పడేయడంతో మృతి చెందిన మగ శిశువు శిశువు మృత దేహాన్ని గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చిన నంద్యాల గూడెం రైతులు.

## బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుని ఇంటి వద్ద పోలీస్ బందోబస్తు



**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పంచాతీ నేపథ్యంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి స్వగ్రామం మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలోని ఇంటి వద్ద పోలీస్ బందోబస్తు. రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, మోత్కూర్ ఎస్సై డి నాగరాజు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వాలీబాల్ క్రీడలను ప్రారంభించిన ఎస్ఐ రాజేందర్



**పినపాక ఆర్ సి /తరంగాలు**
కరకగూడెం మండలంలోని గొల్లగూడెం హజరత్ ఆలీబాబా జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం,ములుగు రెండు జిల్లాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను కరకగూడెం ఎస్ఐ రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేందర్ మాట్లాడుతూ. క్రీడల వలన శారీరిక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కల్గించి, క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాన్ని పెంపొందిస్తుందని అన్నారు. క్రీడాకారులతో పాటు చదువులలో ముందుండాలని తెలిపారు. క్రీడాకారులు, యువత ఏటువంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు షారుఖ్,శ్రీను, మోయిన్,గ్రామస్థులు సత్యం, నగేష్,గ్రామ యువత,క్రీడాకారులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో ఘనంగా వడ్డెరి ఓబన్న 218వ జయంతి



**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో వడ్డెరి ఓబన్న జయంతి 218 జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పల్లపు బాలయ్య గౌరవ అధ్యక్షులు దండ్ల వెంకటయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి సురేష్ జిల్లా ఉపాధ్యక్షులు బోదాస్ మహేష్ మండల అధ్యక్షులు దాండ్ల బాల నరసింహ పట్టణ అధ్యక్షులు ఆలకుంట్ల శీను ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు ధండ్ల భానుచందర్ మండల యూత్ అధ్యక్షులు శివరాత్రి శివ మండల ఉపాధ్యక్షులు మల్లయ్య మండల ఉపాధ్యక్షులు శివరాత్రి మహేష్ పట్టణ ఉపాధ్యక్షులు కొమ్మరాజుల రాజుజిల్లా సోషల్ మీడియా దండ్ల బాలరాజ్ పల్లపు తిరుపతి గూడెం పెద్దమనిషి శివరాత్రి స్వామి శివరాత్రి నరేష్ శివరాత్రి మహేష్ శివరాత్రి నరేష్ వల్లెపు నరేష్ దండ్ల దుర్గయ్య బోదాసు నరసింహ శివరాత్రి రోశయ్య దండ్ల బాల నరసింహ పల్లపు రవి శివరాత్రి రాజు కొమ్మ రాజుల వేములయ్య బోదాసు దుర్గయ్య శివరాత్రి గణేష్ పల్లపు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మతిభ్రమించి మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు



**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్ మాట్లాడుతూ ఆలేరు అభివృద్ధి దాత బీర్ల ఐలన్న పై చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆస్తులు సంపాదించుకోవడం కోసం మాత్రమే పని చేశారని ఏనాడు ఆలేరు ప్రజల అభివృద్ధి కోసం పని చేయలేదు. కానీ బీర్ల ఐలయ్య ప్రజల కోసం ఎమ్మెల్యే అయ్యాక రాత్రనక పగలనక ప్రజా పాలనలో భాగంగా నీటి సమస్యను తీరుస్తూ ప్రజలతో మమేకమై ఉండటం చూసి ఓర్వలేకనే ఇట్టి ఆరోపణలు చేస్తున్నారు. కానీ ఐలన్న ఎమ్మెల్యే గెలవక ముందే బీర్ల ఫౌండేషన్ తో అనేక సేవలు చేస్తూ ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రజా సేవ చేశారని గుర్తుంచుకోవాలి. కొంతమంది పని కట్టుకొని ఐలన్నను బదనం చేయాలని చూస్తున్నారు అని అలాంటి వారు ప్రజాసేవ చేయటంలో ఐలన్నతో పోటీ పడండి కానీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదు అని హెచ్చరిస్తున్నాను. ఇప్పటినుండి బీర్ల ఐలయ్యపై ఆధారాలు లేకుండా పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తే మనోడైన వేరే పార్టీవాడైన ఊరుకునేది లేదు సమయం వచ్చినప్పుడు సరైన విధంగా సమాధానం చెప్తాం ఉప్పలయ్య గౌడ్ అన్నారు.

# పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం





- **-అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు**
- **-జనవరి 26 నుంచి పేదోడు మెచ్చే నాలుగు హామీలు అమలు కాబోతున్నాయి**
- **-ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ న్యాయం జరుగుతుంది**
- **-ఎవరో రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దు**
- **-తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
- **-మల్లెమడుగు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు**
- **-జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తో కలిసి లబ్ధిదారులకు పట్టాలు అందజేత**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం అర్బన్ మల్లెమడుగు గ్రామంలో శనివారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్దిదారులకు పట్టాలు అందించారు. లబ్ధిదారుల కోరిక మేరకు వారి ప్లాట్లలోకి వెళ్లి పాలను పొంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతికి ముందే అర్హులైన పేదలకు ఇళ్ల పంపిణీ ప్రక్రియ మొదలైందని అన్నారు. అందులో భాగంగా ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి పట్టాలు అందించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం పూర్తి అయిందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు, గ్రామ పెద్దలు నిర్ణయం మేరకే అర్హులను గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాని వారు ఎవరో రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దని పేదలకు సూచించారు. మరో పదిహేను రోజుల్లో అంటే ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూసేందుకు ఇచ్చిన మాట ప్రకారం మరో నాలుగు హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. భూమి లేని రైతు కూలీలకు రెండు విడతలుగా ఏడాదికి రూ. 12వేలు ఇచ్చే కార్యక్రమం, భూమి ఉండి సాగు చేసుకునే ప్రతి రైతుకు ఎకరాకు ఏడాదికి రూ. 12 వేలు,అర్హులైన ప్రతి పేదవాడి కుటుంబానికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియతో పాటు ఇల్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి న్యాయం చేకూరే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, 1వ,59వ,60వ డివిజన్ల కార్పొరేటర్లు హుస్సేన్,నిరంజన్,బట్టపోతుల లలితా రాణితో పాటు వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాలలపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు .

**-మాల మహానాడు జిల్లా నేతలు.**



**తరంగాలు/ఖమ్మం టౌన్ /**
మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం ఖమ్మం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగింది ,ఈ సమావేశమునకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ మాలలపై ఎమ్మార్పీఎస్ నాయకులు కళాకారులు చేస్తున్న అసత్య ప్రచారాలు దూషణలు మానుకోవాలని హెచ్చరించారు ,రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలను చైతన్య పరిచేందుకు మాలలపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని ప్రజలకు తెలియజేసేందుకు జనవరి 15 నుండి గ్రామాల్లో మండలాల్లో పర్యటించి మాలలను చైతన్య పరుస్తామని గుంతేటి తెలిపారు, గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిన ఎస్సీ రిజర్వేషన్లను మాల మాదిగ ఉపకులాల లో లబ్ధి పొందిన వారు విద్య ద్వారా ప్రతిభ ఆధారంగా రిజర్వేషన్లను పొందారని మాదిగల అవకాశాలను మాలలు గుంజుకోలేదని అందరూ అభివృద్ధిని సాధించాలని లింగాల రవికుమార్ అన్నారు .ఇప్పటివరకు మాల మాదిగ ఉప కులాల జనాభా ఎవరు ఎంత మేరకు రిజర్వేషన్లు పొందారో ప్రభుత్వపరంగా ఎలాంటి సర్వే జరగలేదని అలాంటప్పుడు మాలలే ఎక్కువ లబ్ధి పొందారని ఎలా అంటారని లింగాల ప్రశ్నించారు ప్రస్తుత జనాభా ప్రకారం 15% నుండి 20% కు ఎస్సీ రిజర్వేషన్ లు పెంచాలని ప్రైవేటు లో రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నేతలు వరద నరసింహారావు ,దామల్ల సత్యనారాయణ ,కొరివి దయానంద్ ,కొట్టే సుధాకర్ ,గాదరి బాబు ,సప్పిడి ప్రభాకర్ ,దాసరి శ్రీనివాస్ ,తలారి రాధాకృష్ణ ,పేరం మల్లయ్య ,కొరివి భాస్కర్ ,కామ ప్రభాకర్ ,జి శ్రీనివాస్ ,కరాటే వేణు ,మేనయ్య ,కొప్పుల రామారావు ,కాసి మల్ల వెంకటేశ్వర్లు ,అంజి ,మహిళా నాయకురాలు నిలవేణి ,రెంటాల ఉపేందర్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి....


**-సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి11,తరంగాలు**
జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా ఈనెల 20 నుండి 24 వరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా జరిగే ఇంటింటికి సిపిఎం కు ప్రజలంతా సహకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక కార్మిక పోరాటాలకు నిలయమైన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. ఈ మహాసభలో రాష్ట్రంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మిలు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, చేతి వృత్తుదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక తీర్మానాలు చేరినట్లు చెప్పారు. ఈ మహాసభ సందర్భంగా జనవరి 25న లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ హాజరవుతున్నారని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో దేశ ప్రజానీకానికి చేసింది ఏమి లేదన్నారు. 10 సంవత్సరాల బిజెపి పాలన మహిళలకు, దళితులకు, బలహీన వర్గాలకు ముస్లిం మైనార్టీలకు రక్షణ కరువైంది అన్నారు. ఐక్యంగా ఉన్న దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలను బిజెపి రెచ్చగొడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. రుణమాఫీ నేటికీ పూర్తి కాలేదని, రైతు భరోసా నిధులు విడుదల చేయలేదన్నారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000 ఇస్తామని చెప్పిన హామీ అమలు నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు గురించి రాష్ట్ర మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా కల్లూరు గ్రామంలో కబడ్డీ.. ముగ్గుల పోటీలు

**-చలసాని రాజీవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు... కబడ్డీ పోటీలకు సహకారం**
**-ఆటల పోటీలు ప్రారంభించడానికినేడు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాక**
**-చలసాని ఫౌండేషన్ చైర్మన్ రాజీవ్**



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి 11,తరంగాలు**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జనవరి 11వ తేదీ నుంచి సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో రాష్ట్రస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల నిర్వహణకు సహకారం అందిస్తున్నామని, ఈ ఆటల పోటీలను రాష్ట్ర పౌరసపరాలు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తం కుమార్ రెడ్డి ప్రారంభించనున్నారని రాజీవ్ ఫౌండేషన్ చైర్మన్ చలసాని రాజీవ్ చెప్పారు. కబడ్డీ ముగ్గుల పోటీల నిర్వాణ కార్యక్రమాలను ఆయన కల్లూరు గ్రామంలో పరిశీలించిన అనంతరం మాట్లాడారు. యువకులు అందరూ కూడా చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాల్సిన అవసరం ఉన్నదన్నారు. నిత్యజీవితంలో బిజీబిజీగా గడిపే వారు అప్పుడప్పుడు ఉల్లాసం ఉత్సాహం కోసం నేహభావం పంపించడం కోసం ఇలాంటి ఆటలు అవసరమని ఆయన చెప్పారు. క్రీడలతో మానసిక ఉల్లాసం ప్రశాంతత లభిస్తుందని, ఆయా గ్రామాలు క్రీడాకారులు వ్యక్తుల మధ్యన సఖ్యత సమైక్యత కోసం తాము క్రీడలను ప్రోత్సహిస్తున్నామని వివరించారు. ఎల్లప్పుడు వంట ఇంటికి పరిమితం కాకుండా మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించవచ్చు అన్నారు. అంతేకాకుండా ఆటల పోటీల వలన క్రీడాకారుల్లో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యం బయటపడుతుందని, గ్రామ స్థాయిలో జరిగే ఇలాంటి ఆటల పోటీల్లో పాల్గొని క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుని జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ పోటీలలో విజయం సాధించిన వారికి మంచి మంచి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామన్నారు. క్రీడాకారులందరూ ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి అవసరం ఉన్న చలసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మీకు సహా సహకారాలు ఎల్లవేళలా అందించడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని, గ్రామీణ క్రీడాకారులలో ప్రతిభను వెలికి తీసే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఆటల పోటీలలో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధుల చెక్కుల పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు



**మఠంపల్లి,జనవరి11,తరంగాలు**
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మఠంపల్లి మండల పరిధిలో గల చౌటపల్లి గ్రామంలో సిఎం సహాయానిధి చెక్కులను శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణి చేసినారు కారెంగుల పాపయ్య కి 60000,బాపనపల్లి చిన్న కాషయ్య కి 60000 ల రూపాయలు,గుండెపంగు ముత్తయ్య కి 28000 ల రూపాయల చెక్కులను చౌటపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండేటి రామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ, వేణుగోపాల స్వామి దేవాలయం చైర్మన్ సింగరపు అరుణ సైదులు మాజీ ఎంపి పి కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ ఇరిగేల సీతారాంరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మోడలింగయ్య లు బాధితులకు చెక్కుల పంపిణి చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో మాజీ సర్పంచ్ గుండెపంగు కృష్ణవేణి నరేష్, చక్కర సుధాకర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు

# నేడు హుజూర్ నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన

**-18.57 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**-నేరేడుచర్ల మండలం కల్లూరులో రాష్ట్ర స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు ప్రారంబించనున్న మంత్రి**
**-నెరేడుచర్ల పట్టణంలో ముస్లిం సోదరులతో ముఖాముఖి**



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి11,తరంగాలు**
రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం హుజుర్ నగర్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు.సుమారు 18.57 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు నెరేడుచర్ల మండలం దిర్శించర్ల నుండి చిట్టెపు బారి గూడెం వరకు 3.20 కోట్లతో సి.ఆర్.ఆర్ నిధులతో నిర్మించనున్న బి.టి రోడ్ పనులకు ఆయన శంఖుస్థాపన చేసునున్నారు.అదేవిదంగా నెరేడుచర్ల పట్టణంలోనీ శివాలయం బై పాస్ ఆర్చి వద్ద 2.79 కోట్లతో నిర్మించ తలపెట్టిన జాన్ పహాడ్ నుండి హుజుర్నగర్ వరకు ఆర్&బి రోడ్ పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారుసుప్రసిద్ధ జాన్ పహాడ్ రహదారి నుండి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వరకు 52 లక్షలతో చేపట్టిన సి.సి రోడ్ పనులకు ఆయన శంఖుస్థాపన చేస్తారుఅదే గ్రామంలోనీ మెయిన్ రోడ్ నుండి హిందు శ్మశానవాటికి వరకు 1.30 కోట్లతో నిర్మించ తలపెట్టిన సి.సి రోడ్ పనులకు ఆయన శంఖుస్థాపన చేస్తారుఆ తరువాత క్రమంలో నెరేడుచర్ల ఎన్.ఎస్.పి క్యాంప్ వద్ద కోటి 50 లక్షల ఎస్.డి.ఎఫ్ నిధులతో మున్సిపాలిటీ పరిధిలోని అంతర్గత రహదారులు సి.సి డ్రెయిన్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేయనున్నారు.అదే వరుసలో నెరేడుచర్ల మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి జాన్ పహాడ్ రహదారి వరకు కోటి 39 లక్షల టి.యు. ఎఫ్.ఐ. డి.సి నిధులతో నిర్మించ తలపెట్టిన సి.సి రహదారి పనులకు శంకుస్థాపన చెయ్యడంతో పాటు నెరేడుచర్ల పట్టణంలో 30 లక్షలతో నిర్మించ తలపెట్టిన గ్రంధాలయ భవనానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేస్తారుఎన్.టి ఆర్ నగర్ లో 33 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సి.సి రోడ్ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు పట్టణంలోని ముస్లిం సోదరులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు2.84 కోట్ల టి.యు. ఎఫ్.ఐ. డి.సి నిధులతో ఆర్-3కాలువ నుండి 6 వ వార్డు కల్వర్టు వరకు నిర్మించనున్న సి.సి డ్రయిన్ పనులకు శిశు మందిర్ వద్ద శంకుస్థాపన చేసిన అనంతరం ఆర్-3 కాలువ నుండి శిశుమందిర్ వరకు సి.సి రోడ్ పనులకు శంకుస్థాపన చేస్తారు.అంతే గాకుండా 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ నున్న నెరేడుచర్ల పట్టణంలోని టౌన్ హాల్ మొదటి అంతస్తు నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు నెరేడుచర్ల శాంతినగర్ లో రెండు కోట్ల టి.యు. ఎఫ్.ఐ. డి.సి నిధులతో శాంతినగర్ బి.టి రోడ్ నుండి కమలానగర్ వరకు సి.సి.రోడ్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.నెరేడుచర్ల మండలం కల్లూరులో 70 లక్షల యం.జి.ఎన్.ఆర్.ఈ. సి నిధులతో సి.సి రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం అదే గ్రామంలో జరగనున్న రాష్ట్ర స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభిస్తారు.

# చేనేత పథకాలను ప్రారంభించడం సంతోషకరం

**-పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు యెలగందుల మహేష్**



**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శనివారం రోజు పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు యెలగందుల మహేష్ పత్రికల వారితో మాట్లాడుతూ చేనేత అభయ హస్తం పథకంలో భాగంగా తెలంగాణ నేతన్న పొదుపు పథకం,తెలంగాణ నేతన్న భద్రత,తెలంగాణ నేతన్న భరోసా పథకాలకు ఉత్తర్వులను జారీచేసిన సీఎం రేవంత్ రెడ్డికి, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో చేనేత సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని నిధులు విడుదల చేయాలని ,జియో ట్యాగింగ్ లేని పద్మశాలి సభ్యులందరికీ నూతన జియో ట్యాగ్ నంబర్ లు ఏర్పాటు చేసే విధంగా చూడాలని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో చేనేతలకు ప్రత్యేకంగా ఇళ్లను కేటాయించాలని ఈ సందర్భంగా కోరుతున్నామని యెలగందుల మహేష్ అన్నారు.

# రాఘవాపురం గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన నేతన్నలు



**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి చేనేత కార్మికులు పాలాభిషేకం చేయడం జరిగింది. చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ చేనేత అభయహస్తం పథకం ఆమోదించడం జరిగింది. ఇందుకుగాను 2024-2025 సంవత్సరానికి రూ.168 .00 కోట్లు విడుదల చేయడం జరిగింది."ఈ పథకాలు జియో ట్యాగ్ నెంబర్ కలిగిన చేనేత మరియు మరమగ్గాల కార్మికులకు వారి అనుబంధ కార్మికులకు వర్తింపజేయడం జరుగుతుంది". తెలంగాణ చేనేత అభయా హస్తం పథకంలోని (3) అనుబంధ పథకాలు.1. తెలంగాణ నేతన్న పథకం:-గతంలో (3)సంవత్సరాల కాలవ్యవధిల ఉన్న ఈ పథకాన్ని ఇప్పుడు (2) సంవత్సరాలకు కుదించి అమలు చేయడం జరుగుతుంది. ఈ పథకమును చేనేత కార్మికులు మరియు మరమగాల కార్మికులకు వర్తింప చేయడం జరుగుతుంది.చేనేత కార్మికులు వారి వేతనంలో 8 శాతం జమ చేసినట్లయితే ప్రభుత్వం 16% వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. మరమగాల కార్మికులు వారి వేతనంలో 8 శాతం జమ చేస్తే ప్రభుత్వం ఎనిమిది శాతం వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది.ఈ మొత్తం నిధులను రెండు సంవత్సరాలు పూర్తయిన తర్వాత వారి సేవింగ్ ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. 2. తెలంగాణ నేతలకు భద్రత :-ఈ పథకం 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వయసు గల చేనేత మరియు మరమగాల కార్మికులు మరణించినట్లయితే వారి నామినీకి ఎల్ఐసి ద్వారా రూ.5.00 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వడం జరుగుతుంది. 59 సంవత్సరాలు మరియు ఆ పైబడి వయసు గల చేనేత మరియు మరమగాల వృత్తిపై ఆధారపడిన కార్మికులకు టెస్కో (TGSCO) ద్వారా రూ.5.00 లక్షలు వారి నామినీకి ఇవ్వడం జరుగుతుంది. 3. తెలంగాణ నేతన్న భరోసా:-ఈ పథకంలో భాగంగా జియో ట్యాగ్ నెంబర్ కలిగిన చేనేత కార్మికుడికి సంవత్సరానికి రూ. 18,000/- మరియు అనుబంధ కార్మికుడికి రూ.6000/- వారి యొక్క ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. ఈ పై మూడు పథకాలు ఫిబ్రవరి 1 -2025 నుండి అమలు చేయడం జరుగుతుంది. ముషం సత్యనారాయణ, ముశం శ్రీనివాస్, మూశం చంద్రమౌళి, ఎలగందుల సిద్దయ్య, గుండు సత్తయ్య, కూరపాటి బిక్షపతి, ఎలగందుల లక్ష్మి, ముశంవెంకటయ్య, స్వామి, సత్యం, ఆనంద్, అరుణ్ కుమార్, ఏలూరు సత్తమ్మ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# కెహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ తరుపున మృతుడి కుంటుంబానికి ఆర్ధిక సహాయం



**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో కొత్తపల్లి అబ్బయ్య,మరియు మాజీ సర్పంచ్ కొమిరిశెట్టి శంకరయ్యలు అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కెహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇద్దరికీ 5000/-లు 5,000/-లు రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాలే మల్లేష్, మాజీ ఎంపీటీసీ సుంకరి పరుశరాములు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, మాజీ సర్పంచ్ కుసుమని హరిచంద్ర, కుసుమణి సత్యనారాయణ, ఆలంశెట్టి పరశు రాములు,లక్కర్సు సత్యనారాయణ,వార్డ్ మెంబర్స్ వడ్డెబోయిన సుధాకర్, గజ్జెల్లి పరుశురాములు,టిఆర్ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, కొత్తపెల్లి సత్తయ్య, కొత్తపెల్లి యాదగిరి, గజ్జెల్లి యాదగిరి ,అల్లంశెట్టి వెంకటేష్ కొత్తపెల్లి మల్లయ్య, అఖిలపక్ష నాయకులు కాలే వెంకటేష్, సుంకరి రామచంద్రు,బిస రాములు, ఆలంశెట్టి యాదగిరి, ముత్తినేని మల్లయ్య, లక్కర్సు శంకరయ్య, ఆకుల నరేష్, నరసయ్య , ఇందూరి యాదగిరి, కొత్తపెల్లి వెంకటేష్, కొత్తపెల్లి సాయికుమార్, పందుల శీను, బోడపట్ల మోహన్ రెడ్డి, జంపాల మచ్చ గిరి,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేసిన జర్నలిస్ట్ మేడి స్వామి మౌర్య



**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో సంక్రాతి పండగ సందర్బంగా చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేసిన జర్నలిస్ట్ మేడి స్వామి మౌర్య గ్రామ ప్రజలకు సంక్రాతి పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ నవీవ్,సంఘపాక వంశీ, మేడి దిలీప్,తరుణ్,రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల గ్రామ వాసి కుమారి బిందు శ్రీకి ఉత్తమ నాట్య కారిణి అవార్డు



**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):** త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి హైదరాబాద్ లో తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు 2025 తెలుగు వెలుగు జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో పల్లెర్ల గ్రామవాసి తండ పాండు కళ్యాణిల కూతురు కుమారి బిందుశ్రీ కీ రోజు ఉత్తమ నాట్య కారిణిగా అవార్డు మరియు కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ లను శనివారం రోజు అందుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో బిందుశ్రీ నాట్య గురువు రమేష్ రాజ్, మరియు బిందుశ్రీ తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కస్టమర్ పై దాడి చేసిన వైన్స్ సిబ్బంది



**ఆలేరు ఆర్సీ,జనవరి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ వైన్స్ షాప్ లో మద్యం తీసుకున్న కస్టమర్.తనకు రావాల్సిన చిల్లర అడిగినందుకు వ్యక్తిపై దాడి చేసిన శ్రీ లక్ష్మీ నరసింహ వైన్స్ షాప్ సిబ్బంది.

## పల్లెర్ల చేనేత సహకార సంఘం భవనంలో సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం



**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని చేనేత సహకార సంఘం భవనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యల చిత్ర పటాలకి చేనేత నాయకులు , చేనేత కార్మికులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా చేనేత సంఘం అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ మాట్లాడుతూ నేతన్న పొదుపు పథకం , నేతన్న భద్రత , నేతన్న భరోసా పథకాలకు ఉత్తర్వులు జారీ చేసిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు . ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా ఉండాలని కోరుకుంటూ మా చేనేత కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి , కొండా సురేఖకి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా , తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ తండ నరసింహ గౌడ్ , తాజా మాజీ వార్డు సభ్యులు సోలిపురం నర్సింహారెడ్డి , పెద్దగాని వెంకటయ్య గౌడ్ , చేనేత సంఘం ఉపాధ్యక్షులు సాయిని అశోక్ , చేనేత సంఘం డైరెక్టర్లు ఏలే నిర్మల , గుర్రం వాసుదేవ్ , ఏలూరి చంద్రకళ లక్ష్మయ్య , గుర్రం మల్లేష్ , చేనేత నాయకులు ఏలే విశ్వనాథం , పొడుగు వెంకటేష్ , గుర్రం నారాయణ , సాయిని పురుషోత్తం , రాపోలు వెంకటేష్ , సాయిని వెంకటేష్ , పొడుగు సత్యనారాయణ , చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా ఎక్సలెంట్ భాష హై స్కూల్ లో సంక్రాంతి వేడుకలు





**పినపాక,ఆర్ సి /తరంగాలు** పినపాక మండలం లోని బయ్యారం క్రాస్ రోడ్లోని ఎక్సలెంట్ భాష హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పచ్చని మామిడాకు తోరణాలు. బంతి చామంతుల గూభలింపులు , రంగు రంగుల ముగ్గులు, ముగ్గుల్లో గొబ్బిళ్లు, కొత్త బియ్యం కలపోతలు , సాంప్రదాయానికి అద్దం పట్టే వస్త్రధారణ లో పిల్లలు.. ఇదంత ఎక్కడో అనుకుంటే పొరపాటే ఎంతో ప్రతిష్టాత్మకంగా గత దశాబ్ద కాలంగా నిర్వహిస్తున్న ఎక్సలెంట్ భాష హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా విద్యార్థులు రంగు రంగుల కలర్స్ తో చక్కని కళాత్మకమైన ముగ్గులు వేసి అలరించి, సంబరాలు జరుపుకున్నారు.సంక్రాంతి పండుగ, ముత్యాల ముగ్గుల , గంగిరెద్దుల సందళ్లు , భోగి పండుగ ప్రాముఖ్యత గురించి ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ యూసఫ్ షరీఫ్ విద్యార్థులకు తెలియజేశారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థినీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ ఎండి ఖాదర్, ఎండి యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఎండి యాకూబ్ షరీఫ్, నర్సారెడ్డి, బండారు బండారు నరేంద్ర , ప్రిన్సిపాల్ అంకం సురేష్, సీనియర్ ఉపాధ్యాయురాలు వలసల మోహన్, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆలేరులో చేనేత కళాకారుల పాలాభిషేకం





**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని పద్మశాలి మరియు చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, అదేవిధంగా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు ఆలేరులోని కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలేరు సిల్క్ సంఘ అధ్యక్షులు పద్మశ్రీ చింత కింది మల్లేశం, ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారుల వ్యవస్థ పట్ల ఉన్నతమైన ఆలోచనలు చేసి నేతన్నలకు 168 కోట్ల రూపాయలు నేతన్నకు చేయూతగా విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా యారన్ సబ్సిడీపై సంవత్సరానికి నేతన్నకు చేయూత పథకం కింద 24 వేల రూపాయలు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేశారు.త్రిఫ్ట్ పథకం గతంలో 36 నెలల గడువుతో ఉండగా ఇప్పుడు దాన్ని 24 నెలలకు కుదించినందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.చేనేత బీమా యధావిధిగా కొనసాగుతుంది అని జౌళి శాఖ వారు ఆదేశాలు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎజాస్, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, పట్టణ పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు బాలస్వామి, బేతి రాములు, బింగి నరసింహులు, బడుగు జహంగీర్, గుజ్జ అశోక్, బేతి శ్రీనివాస్, రచ్చ హనుమంతు, మెరుగు శ్రీధర్, చిట్టి మిల్ల ఉదయ్ కుమార్, బొంతపల్లి మధు, చింతకింది రామానుజం,పాశి కంటి ఉపేందర్, అమృతం నరసింహులు, ఎలగందుల సిద్ధులు, భోగ సంతోష్, ఎలగందుల యాదగిరి, రచ్చ దత్తు,భోగ వెంకటాచలం, పాము మార్కండేయ,రచ్చ సత్యనారాయణ చింతకింది మార్కండేయ, రచ్చ వెంకటేష్, చింతకింది గిరి తదితర పద్మశాలి చేనేత కార్మిక సంఘ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# సుశ్రుత గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించిన ఉప్పల్ శ్రీకర హాస్పిటల్ వైద్యులు



**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సుశ్రుత గ్రామీణ వైద్యులకు ఉప్పల్ పరిధిలోని శ్రీకర హాస్పిటల్ వైద్యులు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా శ్రీకర హాస్పిటల్ వైద్యులు మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ గోరు వెచ్చటి నీరు తాగాలని ప్రజలకు చెప్పాలని వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని మీరు ప్రజలకు చెప్పాలని అన్నారు . సీజనల్ వ్యాధులు జ్వరం , జలుబు , దగ్గు లాంటివి వస్తే వెంటనే వారిని మీరు మాస్కులు వాడామని చెప్పాలని సూచించారు . ముందు మీరు ప్రాథమిక వైద్యం అందించి తగ్గకపోతే ప్రభుత్వ ఆసుపత్రికి గాని లేక పెద్ద ఆసుపత్రికి గాని పంపించాలని కోరారు . అవగాహన సదస్సు కార్యక్రమం అనంతరం సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల గౌరవ అధ్యక్షులుగా అలెపు ప్రసాద్ , మండల అధ్యక్షులుగా బి ఎల్ నారాయణ గౌడ్ , ప్రధాన కార్యదర్శిగా అంబటి రవి కిరణ్ , మండల ప్రచార కార్యదర్శులుగా మస్కు నరేందర్ , గుర్రం మల్లేష్ , మండల గౌరవ సలహా దారులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ , వంగ శ్రీనివాస్ , మండల కార్యవర్గ సభ్యులు శ్యామ్ బాబు , నరేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు ఉపేందర్ , అంజిరెడ్డి , అశోక్ , మచ్చగిరి , శ్రీనివాస్ , ఎల్లారెడ్డి , దేవదాస్ , అచ్చయ్య , శ్రీనివాస్ , నర్సింహ , నాగరాజు , అత్రి , నాగరాజు , మధు , రాజ్ కుమార్ , శ్రీకర హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్

**-గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక**



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి11,తరంగాలు**
జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీని శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాకేష్ డిగ్రీ కళాశాలలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బెల్లంకొండ రామమూర్తి, గౌరవ అధ్యక్షులుగా కాంపాటి రాధాకృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చిత్తలూరు యాదగిరి గౌడ్, కోశాధికారిగా గుణగంటి వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏలుగూరి కిరణ్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు గా బెల్లంకొండ రామచంద్రం గౌడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా పబ్బతి వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ రామమూర్తి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా సూర్యాపేట జిల్లా లోనే గౌడ ఉద్యోగులు 800 మంది సభ్యత్వం కలిగిన అతి పెద్ద సంస్థ జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అని తెలిపారు. జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం రిటైర్డ్ ఉద్యోగులు ఉద్యోగుల సంక్షేమం కొరకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, గౌడ ఉద్యోగుల కొరకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో మద్యం దుకాణాలను గౌడ కులస్తులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. 4 డివిజన్ల పరిధిలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం నాయకులు సాయిబాబాగౌడ్ వెంకటయ్య గౌడ్ కనకమల్లు గౌడ్ తండు అంజయ్య గౌడ్ ,దేశగాని పాపయ్య గౌడ్, అల్లాడి సత్యనారాయణ గౌడ్, చికూరికృష్ణ గౌడ్, మండవ కృష్ణమూర్తి గౌడ్ సురభి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి భాయి పులే స్ఫూర్తితో విద్యార్థినిలు విద్యతో పాటు, సాంస్కృతిక రంగాల్లో రాణించినపుడే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుంది





**-ఎస్.ఎఫ్.ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్, డి వై ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్**



**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని వి.ఆర్.జూనియర్ కళాశాలలో ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ ఆద్వర్యంలో శనివారం రోజు సంక్రాంతి క్రీడోత్సవాలులో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు భారతమ్మ బట్టికారి స్వరూపలు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ డి.వై. ఎఫ్.ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ లు మాట్లాడుతూ సావిత్రి భాయి పులే స్ఫూర్తితో విద్యార్థినిలు విద్యతో పాటు సాంస్కృతిక రంగాల్లో రాణినిచినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని,ప్రస్తుతం ఉన్న సమాజంలో విద్యార్థినీలు ధైర్యంగా ముందుకు సాగాలని పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని వారు అన్నారు. తరతరాలుగా ఎన్నో వివక్షతలను అణచివేతను ఎదుర్కొని తమ సంకెళ్లను తెంచుకొని ఆధునిక సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకోవడంలో మహిళలు ఈ మధ్యకాలంలో ఎన్నో విజయాలను సాధించారని అన్నారు. మహిళలకు సమానత్వాన్ని హక్కులను కల్పించిన రాజ్యాంగం పట్ల విద్యార్థినీలు మహిళలకు అవగాహన కల్పించే విధంగా విద్యా వ్యవస్థ కృషి చేయాలని తమ హక్కులను సాధించుకునేందుకు మహిళలు సంఘటితం అయ్యే విధంగా విద్యార్థినిలు ఇప్పటినుండే చైతన్యం కలిగి భవిష్యత్తులో వచ్చే సవాళ్లను ఎదుర్కొనేందుకు విజ్ఞానాన్ని సాధించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ నాయకులు మాధానీ నవీన్, గాడిపల్లి ప్రశాంత్ రేగోటి ప్రశాంత్ ఎస్.ఎఫ్. ఐ మండల సహాయ కార్యదర్శి కంతి విక్రమ్, ఉపాధ్యక్షులు కాముని ప్రణయ్, రాజు, వి.ఆర్.కళాశాల ప్రిన్సిపాల్ అయ్యప్ప ,కుంతావత్ కమలాకర్, కే.మధు, ఏ.పరుషరాములు, సునంద, మదన్,మానస,జ్యోతి, కళాశాల విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట ప్రజలు సుభిక్షంగా ఉండాలి....

**-ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**
**-కుటుంబ సమేతంగా అరుణాచలం అన్నమలయర్ శివుణ్ణి దర్శించుకున్న ఎమ్మెల్యే మురళి నాయక్ దంపతులు**





**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 11, ( తరంగాలు)**
మానుకోట జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో పడి పంటలు సుభిక్షంగా ఉండాలని అష్టైశ్వర్యాలతో విరాజిల్లాలని అరుణాచల పరమశివుణ్ణి దర్శించుకున్న మహబూబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ దంపతులు దర్శించుకున్నట్లు తెలిపారు. శనివారం సాయంత్రం అరుణాచల శివుణ్ణి సన్నిధిలో లో ఆయన మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడ్డాక రాష్ట్ర పాలనలో రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని .ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతాయని తెలంగాణలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పింస్తున్నమని అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణా మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ముందుగా తెలంగాణ ప్రజలకు మహబూబాబాద్ నియోజక వర్గ ప్రజలకు ప్రత్యేకంగా అందరికీ సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న జయంతి



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ గాలి పోచమ్మ బస్తిలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా గాజులరామారం రవి నారాయణ రెడ్డి నగర్ గాలి పోచమ్మ బస్తిలో వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులర్పించిన అఖిల భారత వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు అఖిల భారత వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ లు నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమల దేవి రాష్ట్ర అధ్యక్షురాలు కుంచపురము రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు సాతాల గోపాల్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఇడగోట్టి పార్వతి, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బోదాసు శ్రీనివాస్, రాష్ట్ర కార్మిక ప్రధాన కార్యదర్శి రేగడి నాగేష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన అధ్యక్షులు వడ్డే మురళి, గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు ఈ నాగరాజు, మిగతా కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మరో మారు అరుదైన అవకాశం అందుకున్న డప్పు కళాకారుడు అమరవరపు సతీష్

**ఢిల్లీలో జరిగే 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అప్పనపేట డప్పు**



**హుజుర్ నగర్, జనవరి 11, తరంగాలు**
మరో మారు అరుదైన అవకాశం డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ అందుకున్నారు.దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకులకు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన అమరవరపు పెద్ద బజార్, విమల దంపతుల కుమారుడు డప్పు కళాకారుడు జానపద సామ్రాట్ అవార్డు గ్రహీత అమరవరపు సతీష్ కు 2వ సారి అరుదైన అవకాశం దక్కింది. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకులో తెలంగాణ మట్టి కళారూపం అయినా డప్పు దరువును రాష్ట్రపతి భవన్ కర్తవ్య పత్ లో మన ఆదినాదం డప్పు దరువులు వినిపించబోతున్నారు.రెండవ సారి అవకాశం కల్పించడం పట్ల ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందె భాస్కర్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ,భారత సంగీత నాటక అకాడమీకీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. అంతరించిపోతున్న డప్పు దరువుకు ప్రాణం పోస్తున్నా డప్పు సతీష్ కి అవకాశం రావటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# సినిమా థియేటర్లలో పార్కింగ్ రుసుములు, టికెట్ ధరలపై నియంత్రణ ఏది?..

**-చర్యలు తీసుకోవాలని బిసి సంఘం అధ్యక్షుడు సిద్ధం రాజు ముదిరాజ్ డిమాండ్**



**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 11 (తరంగాలు):**
సినిమా థియేటర్లలో పార్కింగ్ రుసుములు వసూలు చేయడంపై తెలంగాణ బిసి సంఘం అధ్యక్షుడు సిద్ధం రాజు ముదిరాజ్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన నిషేధం ప్రకటించినప్పటికీ, మల్టీప్లెక్స్‌లు మరియు సినిప్లెక్స్‌లు జిల్లా స్థాయి, మండల స్థాయిలో కూడా పార్కింగ్ ఫీజు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచే స్తున్నాయని విమర్శించారు. ఇది ప్రజా వ్యతిరేక చర్యగా అభివర్ణించిన సిద్ధం రాజు, సబ్ కలెక్టర్ వెంటనే దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కొత్తగా విడుదలయ్యే సినిమాల టికెట్ ధరలను రూ,,200కు పెంచుతున్న పరిస్థితి పట్ల అసహనం వ్యక్తం చేస్తూ, టికెట్ ధరను కనీసం రూ,,150కు పరిమితం చేయాలని కోరారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఇది జరగాల్సిన న్యాయం అని, వేగంగా స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆఫీసుపై కాంగ్రెసు పార్టీ నాయకుల దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యేబిక్షమయ్య,రాష్ట్ర నాయకులు రామచంద్రారెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌పై కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ నాయకుల దాడిని ఖండించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డిలు. ఇదేనా మీ ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆరు గ్యారంటీలపై ప్రశ్నిస్తే బిఆర్ఎస్ పార్టీ నేతలపై మరియు కార్యాలయాలపై దాడుల ఇదేనా ఇందిరమ్మ రాజ్యం ముఖ్యమంత్రి .పోలీసుల సమక్షంలోనే కార్యాలయాలపై దాడులు అలాగే కార్యకర్తలపై కూడా దాడులు రాష్ట్రంలో గాడి తప్పిన లా అండ్ ఆర్డర్ యదేచ్ఛగా కాంగ్రెస్ నాయకుల దాడులు దాడిలో పూర్తిగా ధ్వంసమైన ఆఫీస్ ఫర్నిచర్. దాడులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, కల్లూరి రామచంద్రారెడ్డిలు డిమాండ్ చేశారు.

## గిరిజన సాధికారతకు రాహుల్ గాంధీ ప్రేరణ

**మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**





**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 11(తరంగాలు):** నాగార్జున సాగర్ లో గిరిజన మరియు వెనుకబడిన కులాల అభ్యున్నతిపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ట్రైకార్-ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో బెల్లా నాయక్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బత్తుల లక్ష్మారెడ్డి గిరిజనుల హక్కులు పరిరక్షించడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని, కాంగ్రెస్ పార్టీ గిరిజనుల అభ్యున్నతికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అలాగే రాబోయే రోజుల్లో గిరిజన సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వ సహకారంతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్డులు మరియు భవనాల శాఖ మంత్రి కొమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని శిక్షణ పూర్తి చేసిన గిరిజనులకు సర్టిఫికేట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా గిరిజన నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బత్తుల రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన వాకార్స్ అసోసియేషన్



**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 11,(తరంగాలు)** బత్తుల రమేష్ బాబు కుటుంబానికి మేము సైతం మీకు తోడు అని నిలిచిన రంగలిలా మైదానం వాకార్స్ అసోసియేషన్ శనివారం రోజు రంగలీల మైదానం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మల అంబేద్కర్ ఆధ్వర్యంలో రంగలీల మైదానం వాకార్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా తన వంతు సహాయ సహకారాలు అందించి అందరితో ఆప్తునిగా ఎంతో ప్రేమను రాగాలతో కలిసిమెలిసి ఉన్న బత్తుల రమేష్ బాబు గత కొంత కాలం క్రితం అనారోగ్యంతో గురై ఈ మధ్యనే గుండెపోటు తో స్వర్గస్తులు అయినారు.కావున వారి కుటుంబానికి మేము సైతం మీకు అండగా అని నిలిచినా రంగలీలా మైదానం వాకర్ అసోసియేషన్ సభ్యులు శనివారం రోజు వారి కుటుంబాన్ని పరామర్శించి 41 వేల 700 రూపాయలు సహకారాన్ని అందించి.మీ కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించే విధంగా అండగా ఉంటామని తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో బత్తుల రమేష్ బాబు కుటుంబ సభ్యులు ధనలక్ష్మి, కుమార్తెలు,సోదరులు బత్తుల కుమార్ బత్తుల దేవి ప్రసాద్,రంగలీల మైదానం వాకర్స్ జిల్లా కోశాధికారి కస్తూరి రాజు, ఉపాధ్యక్షులు గుడిమల్ల మోహన్ కడారి కుమార్,బజ్జూరి వాసు,గూడూరు మల్లేశం బైరి నాగరాజు,మహిళా అధ్యక్షురాలు బండి రాజమణి మాజీ చైర్ పర్సన్ కూనూరు వేణుగోపాల్ గౌడ్ ఎంగల సదానందం చివుకుల సతీష్ కార్యదర్శులు కన్నెబోయిన రవి యాదవ్,రణం శ్రీను,శ్రీపతి కుమార్,తాళ్ల కుమార్,గుర్రపు కిరణ్,జక్కుల రాజు,కోదాటి శ్రీధర్,సాంబమూర్తి పాల్గొన్నారు.

## జిల్లాలో పెండింగ్ లో ఉన్న కల్లుగీత కార్మికుల ఎక్స్ గ్రేషియాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**-కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని జయరాములు గౌడ్**




**యాదాద్రి భువనగిరి జనవరి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లాలో కల్లుగీత వృత్తి చేస్తూ ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలుతొ మంచాన పడి భవిష్యత్తులో వృత్తి చేయలేని పరిస్థితిలో ఉన్న గీతా కార్మిక కుటుంబాలకు. వృత్తి చేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు జిల్లాలో పెండింగ్లో ఉన్న రెండు కోట్ల 87 లక్షల రూపాయలను ప్రభుత్వం తక్షణమే మంజూరు చేసి అట్టి కుటుంబాలకు చెల్లించాలని కల్లు గీతా కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు.శనివారం రోజున స్థానిక వృత్తిదారుల భవన్లో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో జయరాములు మాట్లాడుతూ చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని ప్రమాదం అని తెలిసినా కల్లుగీత కార్మికులు తమ జీవనోపాధి కోసం గత్యంతరం లేని పరిస్థితులలో కల్లుగీత వృత్తిలో కొనసాగుతున్నారని వారు వృత్తి చేస్తున్న సందర్భంలో జిల్లాలో ప్రమాదవశాత్తు తాటి చెట్లపై నుండి పడి తీవ్ర గాయాల పాలైన పర్మినెంట్ డిజిబిలిటి కుటుంబాలు 38 అదేవిధంగా మృతి చెందిన కుటుంబాలు 17 .తాత్కాలిక డిజిబిలిటీ కార్మికులు 26 మంది చాలా దీనావస్థలో ఉన్నాయని వారికి ఎక్స్ గ్రేషియాలు రెండు కోట్ల 80 లక్షలు రూపాయలు మంజూరై సంవత్సరం గడిచిన ఇప్పటివరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వల్ల అట్టి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా డబ్బులు అందలేదని దానితో అట్టి కుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం ఎక్స్ గ్రషియా నిధులను విడుదల చేసి కల్లుగీత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నామని చెప్పారు. అదేవిధంగా కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు నివారించడానికి నూతనంగా ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కిట్టులను జిల్లాలోని 17వేల మంది కల్లుగీత కార్మికులకు తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఎక్స్ గ్రిషియా నిధుల మంజూరులో జాప్యం చేస్తే ఈనెల 20వ తారీకున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎక్స్ గ్రేషియా బాధితులతో నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడతామని తెలిపారు ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నెమిలే మహేందర్ గౌడ్,గాజుల ఆంజనేయులు,గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్,కొక్కొండ లింగయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు అంతటి అశోక్, బత్తిని బిక్షం,పులి బిక్షం,చెరుకు మల్లేశా తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు..



**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 11(తరంగాలు ):** రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక హౌసింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ఆటస్థలం లో పిల్లలు, టీచర్లు సంయుక్తంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పిల్లలు రంగు రంగుల ముగ్గులతో ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. వివిధ ఆకృతులలో మంచి సందేశానిచ్చే ముగ్గులను చాలా అందంగా వేసి, రకరకాల పూలతో అలంకరించి చూపరులను ఆకట్టు కున్నారు. ఇట్టి కార్య క్రమానికి ముఖ్య అతిథి గా మిర్యాలగూడ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ , నార్కోటిక్స్ సబ్ ఇన్స్పెక్టర్ పర్వీన్ మరియు సహ సబ్ ఇన్స్పెక్టర్ లావణ్య విచ్చేశారు. ముగ్గుల పోటీల్లో న్యాయనిర్ణేతలు గా పలువురు టీచర్లు పాల్గొన్నారు. సమావేశం లో అతిథులు ప్రసంగిస్తూ పోటీలో పాల్గొనడం ముఖ్యం అని, జయాపజయాలు ముఖ్యం కాదని, చానా కష్ట పడి చదవాలని చెప్పారు. ప్రస్తుతం డ్రగ్ మహమ్మారి పిల్లలను పట్టి పీడిస్తుంది అని, దానికి చానా వరకు దూరంగా ఉంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ బాగా చదువుకొని మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. కె. జయరాజన్ పిల్లల చూపించిన శ్రద్ధ, ఓపిక ను ప్రశంసిస్తూ ఇలాంటి సాంప్రదాయక కార్యక్రమాల వల్ల పిల్లలు యాంత్రిక జీవనం నుండి సాంప్రదాయక జీవితానికి దగ్గరైతారని, పండుగల యొక్క విశిష్టతను, దాని నేపథ్యాన్ని తెలుసుకుంటారని, అదే విధంగా పిల్లల్లో నిబిడీకృతమైన నైపుణ్యాతను, కళాత్మకత గ్రహించే అవకాశం కూడా పండుగలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఇంతగా శ్రమకోర్చి,ఎంతో సహనం తో పిల్లలు వేసి న ముగ్గులను చూసి, ఆనందించి, ఇంత కళ ఉన్న పిల్లలను ఇంకా తర్ఫీదు ఇస్తే, బాగా రాణిస్తారని అన్నారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో ముగ్గుల పోటీలలో విజేతలు గా నిలిచిన వారి బృందానికి అతిథుల చే బహుమతులు అందచేశారు. ఇట్టి రంగోలి కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జిన్సీ జయరాజన్, హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్ ల తో పాటు ఇతర బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది మరియు పాఠశాల తల్లి దండ్రులు కూడా చానా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## 300 కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి

**- మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిన రాయిగూడెం గ్రామస్తులు**



**పాలేరు ఆర్సీ .11జనవరి (తరంగాలు)** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో నేలకొండపల్లి మండలం రాయి గూడెం గ్రామానికి చెందిన 300 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సొసైటీ డైరెక్టర్ కోసూరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సూరేపల్లి సుజాత, సూరేపల్లి ప్రభాకర్, సూరేపల్లి ప్రేమ్ కుమార్ తదితరులు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## మంత్రి పొంగులేటి సౌజన్యంతో ముగ్గుల పోటీలు

**- ఖమ్మం రూరల్ మండలంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన మంత్రి పొంగులేటి సతీమణి మాధురి**

**-ఖమ్మం రూరల్ మండలం నుంచి 500మందికి పైగా మహిళలు హాజరు**






**పాలేరు ఆర్సీ . 11జనవరి (తరంగాలు )** ఖమ్మం రూరల్ .తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సౌజన్యంతో పాలేరు నియోజకవర్గంలోని, నాలుగు మండలాల్లో ముగ్గుల పోటీలు జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం ఖమ్మం రూరల్ మండలం లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఖమ్మం రూరల్ మండలం నుంచి 500 మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. పండుగకి రెండు రోజుల ముందే ఆయా మండలాల్లో పండుగ కోలాహలం కనిపించింది. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఖమ్మం రూరల్ మండలంలో మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి, హాజరై బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకీ పార్టిసిపేషన్ బహుమతిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో పాటు ఖమ్మం రూరల్ మండలం కు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు...

## హార్ట్ సర్జరీ కోసం 2.5 లక్షల ఎల్వోసీ అందజేసిన మంత్రి పొంగులేటి .




**పాలేరు ఆర్సి.11జనవరి (తరంగాలు).** పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన తాటికొండ రేణుక, గుండె సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నది. చికిత్స చేయించుకోవాడానికి స్థానిక ప్రజా ప్రతి నిధులు ధ్వారా మంత్రి పొంగులేటి శ్రీనన్న దృష్టికి తీసుకరాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ కొరకు 2.50 లక్షల రూపాయల ఎల్వోసీ మంత్రి మంజూరు చేశారని, ఆమె ప్రస్తుతానికి హాస్పిటల్ లో కోలుకుంటుందన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేలు మర్చిపోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో 11 గ్రామాల రైతు సంఘాలకు ఉచితంగా పవర్ స్ప్రేల పంపిణీ






**-జై జవాన్ జై కిసాన్ అను నినాదం ఇచ్చిన భారతదేశ రెండవ ప్రధాని భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి 59వ వర్థంతి. వివేకానంద 162వ జయంతి సందర్భంగా 11 గ్రామాల రైతు సంఘాలకు ఉచితంగా పవర్ స్ప్రే ల పంపిణీని భారత వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో అదామా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సౌజన్యంతో అందజేయడం జరిగింది**

**మహబూబాబాద్ బ్యూరో జనవరి 11( తరంగాలు )**
మానుకోట అధ్యక్షులు డాక్టర్ నాగరాజు అధ్యక్షతన భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంత అధ్యక్షులు దాసుగారి సతీష్ గౌడ్ సతి సమేతంగా రాష్ట్ర అధ్యక్షులు సతీష్ గౌడ్ మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముక అని వారు లేనిదే దేశ అభివృద్ధి లేదని చెప్తూ రైతులను సంఘటిత పరచడం వారిలో సోదర భావం పెంపొందించడానికి కొంతమంది రైతును సమూహంగా ఏర్పరిచి వారికి ఉచితంగా పవర్ స్ప్రే ల ని పంపిణీ చేయడం జరిగిందంటూ దీనివలన రైతులలో పరస్పర సోదరభావం పెంపొందుతుందని కలిసి మెలిసి ఒకరికొకరు సహకరించుకునేల చేయడం మా ఉద్దేశమని వ్యాఖ్యానించారు. అలాగే భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి వివిధ సేవా కార్యక్రమాలు విద్యార్థులలో దేశ భక్తిని, నైతిక విలువలు పెంపొందించేందుకు జాతీయ బృందగీతల పోటీలు,భారత్ కో జానో క్విజ్ పోటీల నిర్వహణ, అనీమియా ముక్తభారత్, సాయిల్ టెస్టింగ్ పరికరాల సప్లై ,వికలాంగ సహాయక యోజన మరియు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల గురించి భారత్ వికాస్ పరిషత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి వివిధ సేవలను గురించి వివరించారు భారత్ వికాస్ పరిషత్ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని సందేశమిచారు కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటిభారత్ వికాస్ పరిషత్ సౌత్ ఇండియా రీజినల్ సెక్రటరీ వివి నాగేందర్ మాట్లాడుతూ భారత వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో సమగ్ర గ్రామీణ వికాస్ ప్రాజెక్టుల గురించి వివరించారు కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసినటువంటి డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ రైతులు అధైర్య పడకుండా ఎటువంటి కష్టనష్టాలనైనా ఎదుర్కొని మానసిక సంసిద్ధతతో ఉండి ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉండాలని ధైర్యం చెప్తూ మార్గనిర్దేశం చేశారుకార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసినటువంటి అదామా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు మాట్లాడుతూ భారత వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి అన్ని సేవా కార్యక్రమాలలో తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు భారత్ వికాస్ పరిషత్ ప్రధాన కార్యదర్శి ఓబిలి శెట్టి రామకృష్ణ కోశాధికారి జై ప్రకాష్ లోయ, కార్యక్రమ కన్వీనర్ ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు ప్రభాకర్ రెడ్డి, గణేష్ కృష్ణ మానుకోట శాఖ సభ్యులు ముదిగొండ విశ్వనాథం, పున్నమ్ చంద్ మల్పాని, జానకిరామ్, మాలే కాలినాద్, గోపాల్ గిలడ, శ్రీరంగం మురళి, లెనిన్ బాబు, శ్రీధర్, ద్వారకా దాస్ జవర్, గోవింద్ మంటోలియా, మిరియాల వెంకట్రావు, కెవిఆర్ నరసింహారెడ్డి, ముకుంద్ శార్ద పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

**-కూసుమంచి ఎస్సై**



**పాలేరు ఆర్సీ.11జనవరి(తరంగాలు) .**
ఆటో డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని కూసుమంచి ఎస్ ఐ నాగరాజు తెలిపారు.రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా శనివారం కూసుమంచి కేంద్రంలోని చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలని అన్నారు. ప్రతిరోజూ తమ వాహనాల కండిషన్ చెక్ చేసుకోవాలని, ప్రయాణికులను క్షేమంగా గమ్య స్థానాలకు చేర్చాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, తక్కువ దూరం ఉన్న రాంగ్ రూట్ లో ప్రయాణించవద్దని తెలిపారు. ఆటోలు కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని,రోడ్డు మీద వెళుతున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలన్నారు.అతివేగం ప్రమాదకరమని, జాతీయ రహదారిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఆటోకు కచ్చితంగా నెంబర్ ప్లేట్ కలిగి వుండాలని, మైనర్ లకు వాహనాల ఇవ్వవద్దని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జాతీయ రహదారి భద్రత పెట్రోలింగ్ అధికారి సతీష్, చందు ,గోపి, సురేష్ పలువురు ఆటో డ్రైవర్ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు..

**-బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలను, దౌర్జన్యాలను ఎదిరించిన స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న**

**-వడ్డే ఓబన్న 218వ జయంతి సందర్భంగా రవీంద్ర భారతిలో జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొన్న బీసీ నేత లింగంగౌడ్**




**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 11(తరంగాలు):**
స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న 218వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతు ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. ఆయన చరిత్ర చిరస్మరణీయమన్నారు. వడ్డే ఓబన్న విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజం నిర్మాణం కోసం కృషిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ పాల్గొన్నారు.

## దుగ్యాల శ్రీనివాసరావు 4వర్ధంతి సందర్భంగా మహా అన్నదానం

**తొర్రూర్ జనవరి 11 తరంగాలు...**
మాజీ శాసనసభ్యులు డాక్టర్ దుగ్యాల శ్రీనివాసరావు 4 వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వేల్పూరి మల్లేశం డి ఎస్ ఆర్ చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు రామ సహాయం క్రిష్ణ కిషోర్ రెడ్డి, (డిసిసిబి డైరెక్టర్) పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుగ్యాల శ్రీనివాసరావు చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గా గెలిచినప్పుడు ఆయన చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ రోజు 100 ల మంది అంగన్వాడీ టీచర్లు ఉన్నారంటే దానికి కారణం దుగ్యాల శ్రీనివాసరావు అని అన్నారు.అయిన చనిపోయి నాలుగు సంవత్సరాలు అయినా కూడా మా అందరిలో బ్రతికే ఉన్నారన్నారు.శ్రీనివాస రావు పేరు చిరస్థాయిలో నిలిచెల (డి ఎస్ ఆర్) చారిట్రబుల్ ట్రస్ట్ నిర్వహించామన్నారు.ప్రతి సంవత్సరం శ్రీనివాస్ రావు పుట్టిన రోజు మరియు వర్ధంతి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నమాన్నరు. ఈకార్యక్రమంలో కార్యకర్తలు,నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ అడ్మిషన్స్ నోటిఫికేషన్ జారీ.

**ప్రిన్సిపాల్ జి. వెంకట్ కృష్ణ రెడ్డి**



**నర్సింహులపేట జనవరి, 11(తరంగాలు )**
స్థానిక మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6 నుండి 10 వ తరగతుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది.6 వ తరగతి కి 100 సీట్లకు గాను 7 నుండి 10 వ తరగతి వరకు ఖాళీ ఉన్న సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడును అని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.వెంకట్ కృష్ణ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.
అర్హత కలిగిన విద్యార్థులందరూ ఫిబ్రవరి 28 వ తేది లోగా http.telanganams.cgg.gov.in వెబ్సైట్ నందు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 13 న ఉదయం 6 వ తరగతి వారికి, మధ్యాహ్నం 7 నుండి 10 వ తరగతి వారికి నిర్వహించే ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాయాలని వారు కోరారు.

## వికలాంగురాలికి రూ.25వేలు ఆర్థిక సహాయం అందజేసిన

**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి, 11జనవరి, తరంగాలు :**
మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండల కేంద్రంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి విరాభిమాని,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండీ యూసఫ్ పెద్ద కుమార్తె కు ఆనారోగ్య పరిస్థితి రీత్యా రూ. 25వేలు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, ఆశ్రఫ్ పాషా, కోలా సంపత్, నేతవత్ శ్రీధర్,దేదావత్ ఉపేందర్, గట్టు ప్రవీణ్, కోట బిక్షపతి, ఎండి హుస్సేన్, సల్మాన్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అందజేత**



**నర్సింహుల పేట, జనవరి 11(తరంగాలు)**
నర్సింహుల పేట మండలం రామన్నగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో దారెల్లి ఎల్లయ్య మృతి చెందారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ్రెడ్డి విజయ- ఎల్లారెడ్డి 50కేజీల బియ్యం, గ్రామ పార్టీ, మండల ముస్లింమైనార్టీ అధ్యక్షులు, మహబూబ్ ఖాన్, మండల బీసీ సెల్ అధ్యక్షులు, గుండగాని వెంకన్న నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బేతమల వెంకన్న తోకల వెంకట్ రెడ్డి, యాకుబ్ జాని, సర్వేష్, పొదిల మల్లయ్య, దారెల్లి సాలయ్య, దారెల్లి రామచంద్రు, చుక్క వీరన్న, నవీన్,రమేష్, కృష్ణమూర్తి దేశాపాక రవి, జంగం యాదగిరి , శ్రీను ఎల్లయ తదితరులు పాల్గొన్నారు

## ఆన్ లైన్ బెట్టింగ్ కు పాల్పడి యువకుడు బలవన్మరణం

**అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై ఉరి వేసుకొని ఆత్మహత్య**



**వర్ధన్నపేట,11జనవరి, తరంగాలు :**
ఆన్ లైన్ బెట్టింగ్ కు పాల్పడిన యువకుడు అప్పులపాలై, చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన లైశెట్టి రాజుకుమార్ (28) పాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఎన్నోమార్లు ప్రభుత్వ ఉద్యోగం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేసినా ఉద్యోగం రాకపోవడంతో ఇంటి వద్దనే ఉంటూ పాల వ్యాపారం చేసుకుంటున్నాడు. కానీ ఆన్ లైన్ బెట్టింగ్ కు పాల్పడిన యువకుడు నాలుగు లక్షల వరకు అప్పులు చేశాడు.చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై శనివారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి స్లాబ్ కు ఉన్న రింగ్ కు ఉరి వేసుకొని మృతి చెందినట్లు వర్ధన్నపేట ఎస్ఐ చందర్ తెలిపారు.

## చెస్ పోటీలను ప్రారంభించిన ఎస్ఐ బాబు



**మఠంపల్లి, జనవరి11,తరంగాలు**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలో గల చౌటపల్లి గ్రామములో స్వామి పెద్ద కాషయ్య జ్ఞాపకార్థం అతని మిత్రులు పింగళి చాలామరెడ్డి, వివిల్ ఎన్ రెడ్డి, నర్సింహారావు, నరేందర్ మిత్రులందరూ కలసి నిర్ణయించి సంక్రాతి పండగ పిరస్కరించుకొని చెస్ పోటీ లను నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం ను వేణుగోపాల స్వామి గుడి ప్రాంగణం వద్ద నిర్వహించగా మఠంపల్లి ఎస్ ఐ బాబు ప్రారంభించి మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమం ను అందరు ముఖ్యం గా పిల్లలు ఉపయోగించు కొని ప్రతిభను మెరుగు పరుచుకోవాలని తెలిపారు,ఇట్టి కార్యక్రమం లోకాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండేటి రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ దేవాలయం చైర్మన్ సింగరపు సైదులు, మాజీ సర్పంచ్ ఇరిగేల సితారాంరెడ్డి, మోడే లింగయ్య నాగుల్ మీరా,మద్ది హుస్సేన్ రెడ్డి, షేక్ రహీం తదితరులు పాల్గొని అభ్యర్థులకు అభినందనలు తెలిపారు.

## మోకు దెబ్బ క్యాలెండరును ఆవిష్కరించిన.

### ఎక్సైజ్. సీఐ.నరేష్ రెడ్డి



**నర్సంపేట ఆర్సీ,జనవరి 11,తరంగాలు :**
గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నూతన సంవ త్సరం 2025 క్యాలెండరు ను స్థానిక ఎక్సయిజ్ కార్యాలయం లో సీఐ నరేష్ రెడ్డి శనివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు సంంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎక్సయిజ్ ఎస్ఐ శ్రావని,మోకుదెబ్బ స్టేట్ వర్కింంగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం సొల్తీ సారయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్, చీకటి చిరంజీవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ప్రీమియర్ సామాజిక సేవ ఉత్తమ అవార్డు అందుకున్న

### దళిత రత్న కోంద్ర ఎల్లయ్య



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 11 (తరంగాలు)**
ఎమ్మార్పీపిఎస్ జాతీయ కార్యదర్శి దళితరత్న కోంద్ర ఎల్లయ్య నీ పారుపల్లి రవి శ్రీ ఫౌండేషన్ వారు హైదరాబాద్ సంస్థ ద్వారా గత 30 సం.రాలుగ వివిధ స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున ఈ సంస్థ వారు ( నేషనల్ ప్రీమియర్) అవార్డుకు ఎంపిక చేసి హైదరాబాదులోని సరస్వతీ పరిషత్ ఫంక్షన్ హాల్ లో 11-01-2025 న ముఖ్య అతిథి రిటైర్డ్ ఐ ఏ ఎస్ ఆఫీసర్ చింతల శ్రీనివాస్ రావు సూర్య కళ .పారుపల్లి రవి శ్రీ వారి సతీమణి చేతుల మీదుగా షాలువాతో సత్కరించి మెమొంటో అందజేయడం జరిగినది. కోంద్ర ఎల్లయ్య మాట్లాడుతూ నన్ను ఈ ప్రీమియర్ అవార్డుకు ఎంపిక చేసి అవార్డును అందజేయడం చాలా సంతోషంగా ఉందని గతంలో వివిధ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థల ద్వారా అవార్డులు వచ్చాయని నిరంతరం పేద ప్రజలకు సేవ చేస్తున్నందుకు ఇలాంటివారిని గుర్తించి నాకు అవార్డులు ఇవ్వడం చాలా అభినందనీయమని ఇంకా కొన్ని అవార్డులకు ఎంపిక అయి ఉన్నానని త్వరలోనే పెద్దలందరి ఆశీస్సులతో తీసుకుంటానని ఈ అవార్డులు రావడం వలన ప్రజలకు మరింత సేవ చేయాలనే సంకల్పం ఏర్పడిందని జీవితం ఉన్నంతకాలం ప్రజాసేవకే అంకితం అవుతానని ఈ సందర్భంగా తెలియజేస్తూ. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో అవార్డులు రావాలని మనసారా కోరుకుంటూ. నేషనల్ ప్రీమియర్ సంస్థ హైదరాబాద్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్నవారు కే టీ ఆర్ కాలనీ అధ్యక్షులు పులి శ్రీను, నీరుడు బాలరాజు, శాగంటి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు

# కబడ్డీ పోటీలను ప్రారంభించిన బండారి వెంకన్న,చిలువేరు సమ్మయ్య గౌడ్








**కేసముద్రం,11శనివారం, తరంగాలు :**
బేరువాడ గ్రామంలో శనివారం ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథులుగా పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ లు హాజరై కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఎ సి ఎస్ చైర్మన్ బండారి వెంకన్న మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం తో పాటు ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడతాయని, యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచి మార్గం వైపు నడవడానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ యువతలో ఉన్న క్రీడా విజ్ఞానాన్ని తెలుసుకొని వారిలో ఉండే క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి,యువతకు క్రీడా స్పూర్తిని అందచేయడం కొరకు, వారిలో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుటకు ఉపయోగపడే విధంగా ఉమ్మడి వరంగల్ ఖమ్మం జిల్లా స్థాయి కబడ్డీ షటిల్ డాన్స్ పోటీలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని




ఏకలవ్య యూత్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేరువాడ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జూకంటి బాల కొమరయ్య,ఎర్రం శెట్టి అశోక్,ముదిగిరి చిన్న సాంబయ్య, రామకృష్ణ పబ్బతి ప్రశాంత్ గౌడ్,కొండేటి కళాధర్,ఏకలవ్య యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపాక వెంచర్ పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని ప్రమాణానికి బీర్ల సిద్ధమా?

**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక వెంచర్ వివాదంపై తనపై వస్తున్న ఆరోపణలు అవాస్తవాలు అని సైదాపురం వీరభద్ర స్వామిపై ప్రమాణానికి బీర్ల ఐలయ్య సిద్ధమా? ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆరోపణలపై బీర్ల ఐలయ్య ఎందుకు నోరు మెదపడం లేదు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బీర్ల ఐలయ్య మతిభ్రమించి మాట్లాడుతున్నడు. శుక్రవారం దాతరుపల్లిలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితపై బీర్ల ఐలయ్య మాట్లాడిన తీరుని తీవ్రంగా ఖండించిన గొంగిడి మహేందర్ రెడ్డి .నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేదిలేదని తేల్చిచెప్పింన గొంగిడి మహేందర్ రెడ్డి. వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడితే ఐలయ్య గురించి పెద్ద పుస్తకమే రాయోచ్చని, ఒకప్పుడు చిట్టీలు కట్టలేని స్థితిలో నువ్వున్నది నిజం కదా అని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆరోపించారు. యాదగిరిగుట్టలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే, తన భార్య సునీతను బీర్ల ఐలయ్య ఇష్టానుసారంగా మాట్లాడారని, బీర్ల ఐలయ్యపై తీన్మార్ మల్లన్న చేసిన ఆరోపణలనే గొంగిడి సునీత రిపీట్ చేశారని తెలిపారు. బాధ్యత గల ప్రతిపక్ష నాయకురాలిగా మాట్లాడాల్సిన బాధ్యత గొంగిడి సునీతపై ఉందని, బీర్ల ఐలయ్యపై గొంగిడి సునీత చాలా హుందాగా ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. కొలనుపాక ల్యాండ్ ఇష్యూలో జంగయ్య అనే వ్యక్తి నీ వద్దకు వచ్చింది నిజం కాదని, వీరభద్రస్వామి దేవాలయంలో ప్రమాణం చేస్తావా అని సవాల్ విసిరారు. జంగయ్య మార్వాడీకి 18 ఎకరాలు చేసింది నిజం కాదని, సీఐ కొండల్ రావుతో




మార్వాడీని బెదిరించి 10 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకుంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అక్రమ డాక్యుమెంట్లు చేశారు కాబట్టే తన అనుచరులు కానుగు బాలరాజు గౌడ్, చీర శ్రీశైలం, దుంబాల వెంకట్ రెడ్డి, ఉపేందర్ గౌడ్ ను తీన్మార్ మల్లన్న వద్దకు పంపితే, తీన్మార్ మల్లన్న చీవాట్లు పెట్టాడని ఆరోపించారు. నిజాలు బయటపెట్టిన తీన్మార్ మల్లన్నకు బీఆర్ఎస్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఐలయ్య ఆలేరు నియోజకవర్గంలో ప్రతి క్రషర్ నుండి రూ.2 లక్షల చొప్పున లంచాలు వసూలు చేస్తుంది నిజం కాదా అని ప్రశ్నించారు. ఆలేరు నియోజకవర్గంలో తనకు 7 ఫాం హౌస్ లు ఉన్నాయని బీర్ల అయిలయ్య ఆరోపిస్తున్నరని, ఒక్క ఫాం హౌస్ ఉందని నిరూపిస్తే బీర్ల ఐలయ్య పేరుపైనే రిజిస్ట్రేషన్ చేస్తానన్నారు. పదేళ్ళు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఒక్క భూదందా చేయలేదని తమపై ఉద్యమ కేసులు తప్ప ఒక్క కేసు లేదన్నారు. బినామీ ద్వారా వర్తక సంఘానికి మరో 15 షాపులు ఇస్తామని, ఒక్కో షాపునకు రూ.50 వేల చొప్పున రూ.70 లక్షలు తీసుకున్నది నిజం కాదా అన్నారు. దేవస్థానంలో పర్మనెంట్ ఉద్యోగాల కోసం నాయిబ్రాహ్మణుల నుండి కూడా డబ్బులు తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోందని, నాయి బ్రాహ్మణులను పర్మనెంట్ చేయడానికి రూ.1 కోటి ఎమ్మెల్యేకు ఇచ్చామని నాయి బ్రాహ్మణులే స్వయంగా చెప్తున్నారని, ఇవన్నీ ఆరోపణలు మాత్రమే, నిజం కాదని వీరభద్రస్వామి గుడిలో ప్రమాణం చేస్తావా అని అన్నారు. బీఆర్ఎస్ క్యాడర్ పై ఇష్టానుసారంగా కేసులు పెడితే సబ్ రిజిస్ట్రార్ కు పట్టిన గతే పోలీసులకు పడుతుందన్నారు. కొండమడుగు, బొమ్మలరామారంలో ఓ రియల్టర్ ను బెదిరించి పెద్ద వాహనం కొన్నావని, వేల్పుపల్లి శివారులో ఎమ్మెల్యే ఐలయ్య, మదర్ డెయిరీ చైర్మన్ కలిసి చేసిన వెంచర్ కు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని ఆరోపించారు. బీర్ల అయిలయ్య తెచ్చిన ఒత్తడిని తట్టుకోలేక యాదగిరిగుట్ట తహశీల్దార్ నాలుగు నెలల నుండి సెలవులు పెట్టి వెళ్లిపోయాడని ఆరోపణలు వస్తున్నయాన్నారు. ఐలయ్య కారణంగా ఆలేరు నియోజకవర్గానికి చెడ్డపేరు వస్తుందని, ఆరోపణలు రావడంతో మతిస్థిమితం కోల్పోయి, ఫ్రస్టేషన్ లో బీర్ల ఐలయ్య మాట్లాడుతున్నడని విమర్శించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# మోడ్రన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించిన వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్





**కేసముద్రం, జనవరి 11, (తరంగాలు)**
కేసముద్రం మండల కేంద్రం లో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నందు కీర్తిశేషులు వేం చేన్న కృష్ణారెడ్డి, వేం పురుషోత్తం రెడ్డి ల జ్ఞాపకార్థంగా ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి మోడ్రన్ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిలుగా హాజరై క్రీడజ్యోతి వెలిగించి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ముందుగా వేం కృష్ణారెడ్డి,పురుషోత్తం రెడ్డి లకు నివాళులు అర్పించి అనంతరం ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ. గతంలో రాజకీయాలకు అతీతంగా ఈ మండలంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, క్రీడా పోటీలు, ప్రభుత్వ కళాశాల నిర్మాణం అలాగే అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పుడు కూడా అందరూ కలిసికట్టుగా ఉండి మండలాన్ని అభివృద్ధి పదంలో సాగించాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామీణ క్రీడలు అభివృద్ధి చెందాలని, అందులో భాగంగానే ప్రజా ప్రభుత్వం సీఎం కప్ వంటి కార్యక్రమాలు




నిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగే విద్యా, ఉపాధి అభివృద్ధికి కూడా ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ,మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ధన్నసరి పిఎసిఎస్ చైర్మన్ మర్రి రంగా రావు,వద్దిరాజు కిషన్, పిసీసీ సభ్యులు దశ్రు నాయక్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మురళి, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, బండారు దయాకర్, మాజీ ఎంపీపీ వెంకట స్వామి, వేముల శ్రీనివాస్ రెడ్డి, కుమార్, ఏదెళ్ల యాదవ్ రెడ్డి, నునావత్ రాధా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, నాగరాజ్, పిఈటిలు చెడుపేల్లి అయిలయ్య,శంకర్, రాజేందర్, అధికారులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, మాజీ ప్రజాప్రతినిధులు,క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సమన్వయంగా పని చేయాలి

**-ఈ ఔషది వర్క్ షాపులో హనుమకొండ జిల్లా డియంహెచ్ఓ డాక్టర్ అల్లం అప్పయ్య**






**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
వైద్య సిబ్బంది సమన్వయంగా పని చేయాలని,ఈ ఔషది వర్క్ షాపులో హనుమకొండ జిల్లా డియంహెచ్ఓ డాక్టర్ అల్లం అప్పయ్య అన్నారు.వైదులు, ఫార్మసిస్టులు,నర్సింగ్ ఆఫీసర్స్ సమన్వయంగా పని చేసి మందుల నిల్వలు కాలం చెల్లకుండా,సద్వినియోగం చేసుకోవచ్చని హన్మకొండ డి.యం.హెచ్.ఓ. డాక్టర్ అల్లం అప్పయ్య అన్నారు.శనివారం కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో హన్మకొండ జిల్లాలోని అన్ని ఆసుపత్రుల పి.హెచ్.సి., సి.హెచ్.సి. వైద్యులు, ఫార్మసిస్టులు,స్టాఫ్ నర్స్ కు ఈ ఔషది పైన వర్క్ షాపును సెంట్రల్ మెడిసిన్ స్టోర్,జిల్లా వైద్య శాఖ సంయుక్తంగా నిర్వహించిన వర్క్ షాపులో డి.యం.హెచ్.ఓ. డాక్టర్ అల్లం అప్పయ్య మాట్లాడుతూ 330 రకాల మందులు పి.హెచ్.సి.లకు వినియోగించుకోవచ్చన్నారు.మొత్తం సి.యం.ఎస్.ల ద్వారా డి.యం.ఇ, టి.వి.వి.పి., పి.హెచ్.సి. లకు 568 రకాల మందులను ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశాల మేరకు భవిష్యత్తులో వార్షిక ఇండెంట్లు పంపేటప్పుడు పారదర్శకంగా,అవసరమైన మందులను ఇండెంట్ చేయాల్సిన భాధ్యత వైద్యులు,ఫార్మసిస్టులపై ఉందన్నారు.సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ఫార్మసిస్టు ఉప్పు భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రతి జిల్లా కేంద్రాలలో సి.యం.ఎస్.ల ఏర్పాటుతో మందుల సరఫరా మెరుగు పడనుందన్నారు.ఈ వర్క్ షాపులో సుమారు 130 మంది సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టి.వి.వి.పి. సూపరింటెండెంట్ డాక్టర్ గౌతం చౌహాన్,జి యం హెచ్ ఆర్ యం డాక్టర్ అంబరీష్, డిప్యూటీ డి.యం.హెచ్.ఓ,డాక్టర్ విజయ్కుమార్, కె.యు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్, ఫార్మసిస్టులు బత్తిని సుదర్శన్ గౌడ్, కందకట్ల శరత్బాబు,నళిని,జిల్లా అధికారులు అశోక్ రెడ్డి, ప్రసన్నకుమార్, మాధవరెడ్డి, వైద్యులు,సిబ్బంది రజనీకాంత్, క్రాంతి, పాల్గొన్నారు.

# తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ 2025 క్యాలెండరు ఆవిష్కరణ




**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
జిల్లా ప్రజా పరిషత్ వరంగల్ కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరమ్ అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్ అధ్యక్షతన జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామ్ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి కల్పన, టిఎన్జిఓ స్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ 2025 క్యాలెండరు ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల సేవలు మరువలేని అని,వారు అనేక గ్రామస్థాయి కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారన్నారు.జిల్లా అధ్యక్షులు రామ్ కిషన్ మాట్లాడుతూ ఉద్యోగ తన వంతు బాధ్యతను నిర్వహిస్తూ సంఘ శ్రేయస్సు కోసం పాటుపడాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జిఓ స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజే వేణు, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి వెంకట రమణ, అసోసియేట్ అధ్యక్షులు సదానందం, రఫీ,ఎంపీడీఓ ల సంఘం అధ్యక్షులు రవీందర్, ఎంపీవో లో సంఘం అధ్యక్షులు కొమురయ్య, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ కార్యదర్శి దయ్యాల సదానందం, కోశాధికారి పృథ్వి రాజ్, టిఎన్జిఓ స్ సంయుక్త కార్యదర్శి పాక శ్రీనివాసులు, టిఎన్జిఓ స్ కోశాధికారి సదానందం,సిటీ ప్రెసిడెంట్ రాజేష్,సంయుక్త కార్యదర్శులు సల్లూరి రఘు,శరత్, రజిత,పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎన్ఎస్యూఐ నాయకులను వెంటనే అరెస్టు చేయాలి

**-బిఆర్ఎస్ యూత్ కార్యదర్శి ఎర్ర నవీన్ రెడ్డి**



**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంపై ఎన్ఎస్ యూ ఐ కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిందితులను వెంటనే అరెస్టు చేయాలి అన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్రంలో శాంతి భద్రతలు కనుమరుగు అయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి మీ ప్రభుత్వంపై ప్రశ్నిస్తే ఇచ్చిన హామీల గూర్చి అడిగితే దాడులా! ఇందిరమ్మ రాజ్యంలో మీరు రైతులకు ఇస్తానన్న రైతు భరోసా అడగడం నేరమా ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేస్తే వాటిని అడగడం తప్పా నిరుద్యోగ భృతి నెలకు 4 వేల రూపాయలు ప్రతి విద్యార్థికి విద్యా భరోసా కార్డు మీద 5 లక్షలు ఇస్తామన్నారు. అవి అడగడం తప్పా దేనికి ఈ దాడులు చేతనైతే వాటిని ప్రజలకు చెరవేయండి అది చేత కాక ఇలా భౌతిక దాడులు చేయడం సిగ్గుచేటు మీరు ఎన్ని దాడులు చేసిన ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని అన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే దాడులు చేస్తారా

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త, డా,ర్యాకల శ్రీనివాస్**




**ఆలేరు ఆర్సీ, జనవరి 11(తరంగాలు):**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు వారిపై భౌతిక దాడి చేయడానికి ప్రయత్నించి, పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడం చాలా సిగ్గుచేటని దీని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

## స్కూల్ సెలవుల సమయంలో పిల్లలపై ఓ కన్నేసి ఉంచండి ప్రమాదలను నిరరించండి.

**ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్**



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 11 (తరంగాలు)**
పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ సూచించారు పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని అయన అన్నారు పిల్లలను బావుల్లో చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని , ఈత నేర్పించాల్సిన అవసరమైతే తామే స్వయంగా వారికి తోడుగా వెళ్లలని అన్నారు మైనర్ లను బైక్ నడపమని చెప్పొద్దు. పిల్లలకు బైక్ తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి మొబైల్ ఫోన్లు, ట్యాబ్లు వారికి ఇవ్వొద్దు. ఇవ్వాల్సిన అవసరం అయితే మీ కనుచూపు మేరలోనే ఉండే విధంగా ఏర్పాటు చేయాలి ప్రత్యేక గదిలో ఒంటరిగా ఉండడం వల్ల అనర్థాలకు దారి తీస్తుంది స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి ఇంట్లో పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలి వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి సంప్రదాయాలను నేర్పించాలి కాలిగా ఉంచకుండా పిల్లలకు ఆసక్తి గల అంశాలపై (డ్యాన్సు, సంగీతం) అవసరమైన శిక్షణ ఇప్పించాలి తల్లిదండ్రులు తమ పిల్లలని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలి వారన్నారు